teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

## ముమ్మరంగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులు

ఆకస్మికంగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

డిసెంబర్ 9న తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం

2



ములుగు | సంపుటి : 03 | సంచిక : 206 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 23 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5
Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



2

టొమాటో గ్రాండ్ ఛాలెంజ్ కింద

## 28 ప్రాజెక్ట్‌ల ప్రభుత్వం ఎంపిక

వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరే



## జీహెచ్ఎంసీలో హైడ్రా భాగం కాదు

2

సెపరేట్ వింగ్.. కమిషనర్ రంగనాథ్ స్పష్టం



2

## లోక్ మంథన్ కళా ప్రదర్శనను ప్రారంభించిన రాష్ట్రపతి

కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా : గవర్నర్




## ప్రజా పాలనపై తెలంగాణ

# సీఎంవో నోట్ విడుదల

ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు అంటూ నోట్

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



2

హైదరాబాద్, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రజా పాలనపై తెలంగాణ సీఎంవో నోట్ విడుదల చేసింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగిందని, తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించిందని తెలిపింది.

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై

# బీఆర్ఎస్‌కి ఎదురుదెబ్బ

తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

ఎలాంటి చర్యలకైనా స్పీకర్ దే తుది నిర్ణయం

సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేస్తూ డివిజన్ బెంచ్ తీర్పు



హైదరాబాద్, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై హైకోర్టులో బీఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. పార్టీ మారిన ప్రజాప్రతినిధులపై ఎలాంటి చర్యలు చేపట్టేందుకైనా స్పీకర్ దే తుది నిర్ణయమని వెల్లడించింది. దాంతో ఈ కేసు వ్యవహారం తిరిగి తిరిగి అసెంబ్లీ స్పీకర్ దగ్గరకే వచ్చి చేరినట్లైంది. కాగా తమకు అనుకూలంగా తీర్పు వస్తుందని చెబుతున్న బీఆర్ఎస్ నేతలకు.. ఈ తీర్పు గట్టి

మిగతా 2 లో

## స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం

అనర్హత పిటిషన్ల హైకోర్టు తీర్పుపై స్పందించిన కేటీఆర్



తెలంగాణ బ్యూరో, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అనర్హత పిటిషన్ల విషయమై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని బెంచ్ తీర్పుపై ఆయన స్పందించారు. మొన్నటి వరకు

మిగతా 2 లో




## ధరణి ఆప్షన్ల ఫైనల్ అధికారాలు వికేంద్రీకరణ

కలెక్టర్‌పై తగ్గనున్న పని భారం

ధరణి బాధితులకు లభించనున్న ఊరట

గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా ధరణిలో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఎజెండాలో ప్రధాన అంశం. అయితే ఇప్పటికీ ధరణి దరఖాస్తులు క్లియర్ కాకపోవడంతో బాధితులు నిత్యం కలెక్టర్ కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నారు.

తెలంగాణ బ్యూరో, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): దీంతో బాధితులు సమస్య పరిష్కారం కావడం లేదని ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయాలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగానే అధికారం చేపట్టిన కొద్ది రోజులకే ధరణిలోని ఆప్షన్లు మారుస్తూ నిర్ణయం తీసుకుంది. అయినప్పటికీ రైతులకు ఈ ఆప్షన్లు ఉపశమనం కలిగించలేదని తెలుస్తోంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ధరణి ఆప్షన్ల ఫైనల్ అధికారాలు వికేంద్రీకరణ చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో కలెక్టర్ పై భారం తగ్గడమే

మిగతా 2 లో

## ఛత్తీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

భద్రత దళాలు, మావోయిస్టులకు మధ్య కాల్పులు

పది మంది మావోయిస్టులు మృతి చెందినట్లుగా సమాచారం

ఛత్తీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. సుక్మా జిల్లాలోని మావోయిస్టులు సమావేశమయ్యారనే పక్కా సమాచారంతో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రత దళాలు, మావోయిస్టులకు మధ్య హెూరాహెూరీ కాల్పులు జరిగాయి. ఉదయం నుంచి కొనసాగుతున్న కాల్పుల్లో పది మంది మావోయిస్టులు మృతి చెందినట్లుగా సమాచారం అందుతోంది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలో భారీగా ఆయుధాలు, పేలుడు సామాగ్రిని భద్రత బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

తీన్మార్ న్యూస్ డెస్క్, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): మావోయిస్టులకు అడ్డాగా ఉన్న చత్తీస్ ఘఢ్‌లోని సుక్మా జిల్లాలో మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. శుక్రవారం ఉదయం మావోయిస్టులకు భద్రత బలగాలకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో పది మంది

మిగతా 2 లో





## మహాలక్ష్మి పథకం కింద రూ.2500పై కీలక ప్రకటన

కొత్త ఏడాదిలో కళ్యాణలక్ష్మి ద్వారా తులం బంగారం

సబ్ కమిటీ నివేదిక రాగానే రైతు భరోసా అందిస్తాం

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటన

2

## కొత్త నర్సింగ్ కాలేజీలకు పరిపాలన అనుమతులు మంజూరు



తెలంగాణ బ్యూరో, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులకు సర్కార్ గుడ్ న్యూస్ తెలిపింది. రాష్ట్రంలో మరో 13 కొత్త నర్సింగ్ కాలేజీల కు పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ అయ్యాయి. రూ.338 కోట్లతో ఈ కాలేజీలను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో కాలేజీలో కనీసం 60 సీట్లు ఉండేలా చర్యలు తీసుకోనున్నారు.

## పర్మిషన్లు ఉంటే ఆ ఇళ్లను కూల్చబోం

ఎఫ్టీఎల్ పరిధిలోని ఇళ్ల కూల్చివేతలపై కీలక వ్యాఖ్యలు... హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న ఇళ్ల కూల్చివేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఎఫ్టీఎల్ లో ఇళ్ళు ఉన్నప్పటికీ పర్మిషన్లు ఉంటే ఆ ఇళ్లను కూల్చబోమని అన్నారు. రిటైర్డ్ ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, వాతావరణ నిపుణులు, అన్ని శాఖల మేధావులతో మీటింగ్ పెట్టామని ఎఫ్టీఎల్ పరిధిని ఎలా నిర్ధారణ చేయాలి, చెరువుల సమస్యలు వంటి అంశాలపై చర్చించామని అన్నారు.



హైదరాబాద్, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, నాళాలను ఎలా పునరుద్ధరించాలనే అంశాలపై అభిప్రాయాలను తెలుసుకున్నామని వెల్లడించారు రంగనాథ్. ఈ మీటింగ్ లో చర్చించిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. చెరువులను కాపాడుకోవడానికి ప్రజలను భాగం చేయించాలని ఇకనుంచి ఎఫ్టీఎల్ లో

మిగతా 2 లో

# ప్రజా పాలనపై తెలంగాణ సీఎంవో నోట్ విడుదల



- ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది.
- గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీ లేక విసిగి వేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్ లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలిగించిందని తెలిపింది.
- పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది.
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రద్దయినవి.. వాయిదా పడ్డవి.. పెండింగ్ లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించింది.
- దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్ ను ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర ప్రక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది.
- బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే% % కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది.
- జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10006 మంది ఉద్యోగాల్లో చేరారు.
- రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి.. కొత్త ప్రభుత్వం 8,304 మందికి నియామక పత్రాలను అందించింది.
- పేపర్ లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసింది. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది.
- షెడ్యూలు ప్రకారం నవంబర్ లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది.
- టీజీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఈ ఏడాదిలో 3,393 ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు, రవాణా శాఖ పరిధిలో 96 మంది ఏఎంవీఐలకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందించారు.
- గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన గ్రూప్ 4 తుది ఫలితాలను టీజీపీఎస్సీ వెల్లడించింది. మొత్తం 8143 మంది ఎంపికైన అభ్యర్థులకు ప్రజా ప్రభుత్వం తొలి విజయోత్సవాల సందర్భంగా నియామక పత్రాలు అందించనుంది.
- పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్ పోస్టుల నియామకాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం అధిగమించింది. ఎంపికైన 16067 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించింది.
- మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు అధ్వర్యంలో 7094 మంది స్టాఫ్ నర్స్ ల నియామకాలు విజయవంతంగా పూర్తి చేసింది. వీరిలో 6956 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చింది.
- ఇటీవలే 1,284 ల్యాబ్ టెక్నిషియన్, 2,050 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) పోస్టులు, 633 ఫార్మసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టుల భర్తీ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. మొత్తం 5378 పోస్టుల నియామకాలు వివిధ దశల్లో ఉన్నాయని నోట్ లో పేర్కొంది.

## ముమ్మరంగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులు



హైదరాబాద్, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులను సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు పనులు చేస్తున్న కూలీలను పలకరించిన రేవంత్ రెడ్డి పనులు జరుగుతున్న తీరు, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. తెలంగాణ తల్లి విగ్రహ పనుల పరిశీలనను రేవంత్ రెడ్డి ఎక్స్ లో పోస్టు చేశారు. రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో నాలుగు కోట్ల ప్రజల ప్రేమమూర్తి తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు శరవేగంగా జరుగుతోన్న పనులను ఈ రోజు పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పవిత్ర కార్యంలో పాలుపంచుకుంటున్న శ్రమ జీవులతో పనులు జరుగుతున్న తీరు ఇతర అంశాలపై కాసేపు ముచ్చటించడం జరిగిందని ట్వీట్ చేశారు. కాగా రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు ఆగస్టు 28న సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. యూపీఏ తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం ప్రకటన చేసిన రోజు సోనియాగాంధీ జన్మదినం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రమాణ స్వీకారం చేసిన రోజైన డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే నిర్ణయించిన విషయం తెలిసిందే. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేయని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటును తను చేసి చూపించాలని రేవంత్ రెడ్డి సంకల్పించారు. విగ్రహ రూపకల్పన బాధ్యతను జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కు అప్పగించారు.

## మహాలక్ష్మి పథకం కింద రూ.2500 పై కీలక ప్రకటన

తెలంగాణ బ్యూరో, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2500 పై కీలక ప్రకటన చేసింది. ఈ నేపథ్యంలో మహాలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.2500, కళ్యాణలక్ష్మి ద్వారా తులం బంగారం కొత్త ఏడాదిలో (2025) అందజేయనున్నట్లు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. అంతేకాదు మంత్రుల సబ్ కమిటీ నివేదిక రాగానే రైతు భరోసా ఇస్తామన్నారు. సర్పంచుల పెండింగ్ బిల్లులను డిసెంబర్ 9 నాటికి చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో గత బీఆర్ఎస్ పాలన పై విమర్శలు గుప్పించారు. రూ.వేల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ఆర్థిక సంక్షోభంలో నెట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది అని మండిపడ్డారు.

## పర్మిషన్లు ఉంటే ఆ ఇళ్లను కూల్చబోం

మొదటి పేజీ తరువాయి

నిర్మాణాలు రాకుండా చూసుకుంటామని అన్నారు. బెంగుళూరులో చెరువుల పరిరక్షణ బాగుందని అక్కడ పర్యటించి అధ్యయనం చేశామని అన్నారు. చెరువుల పునరుద్ధరణకు అయ్యే ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. సర్వే ఆఫ్ ఇండియా, అలుగు హైట్, విలేజ్ మ్యాప్, లేక్ స్ప్రెడ్ డేటా లను పరిగణనలోకి తీసుకుని చెరువులకు ఎఫ్టీఎల్ ఫిక్స్ చేస్తామని వెల్లడించారు రంగనాథ్. శిఖం భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని బతుకమ్మ కుంటలో ప్రస్తుతం మిగిలిన ల్యాండ్ లోనే చెరువును డెవలప్ చేస్తున్నామని అన్నారు. కొందరు కోర్టుకు వెళ్లి స్టేటస్ కో ఆర్డర్ తీసుకొచ్చారని, మేము కోర్టు లో కౌంటర్ వేసి కోర్టు ఆర్డర్ వెకేట్ చేయించి త్వరలో పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు కమిషనర్ రంగనాథ్.

## ధరణి ఆప్షన్ల ఫైనల్ అధికారాలు వికేంద్రీకరణ

మొదటి పేజీ తరువాయి




కాకుండా ధరణి బాధితులకు కొంత ఊరటేనని చెప్పాలి. ఇంతకాలం కలెక్టర్లు ధరణి దరఖాస్తులతోనే కాలం గడిచిపోయిన పరిస్థితులున్నాయి. ఇప్పుడు జిల్లాలోని అన్ని శాఖలను సమన్వయం చేయడంతో పాటు అభివృద్ధి కార్యాక్రమాలపై దృష్టి పెట్టే అవకాశం ఉంది.

**రెండు ఆప్షన్లకే కలెక్టర్ అధికారం**

గత ప్రభుత్వంలో 33 ఆప్షన్లకు కలెక్టర్ ఫైనల్ అథారిటీ ఉండే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడు ఆప్షన్లకు కుదించింది. ఇప్పుడు కేవలం రెండు ఆప్షన్లకే పరిమితం చేసింది. కలెక్టర్ ధరణి దరఖాస్తులు ఎన్ని క్లియర్ చేస్తున్నారు? ఏ ఏ స్థాయిలో దరఖాస్తుల అప్లికేషన్లు ఉన్నాయనే విషయాన్ని సమీక్షించుకునే వీలు ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం పని విభజన చేయడంతో పెండింగ్ దరఖాస్తులు తొందరగా క్లియర్ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం కలెక్టర్ లాగిన్ లో నిషేధిత జాబితాలో ఉన్న భూములు, టీఎం-33 ఆప్షన్లు మాత్రమే ఉన్నాయి. మిగిలిన లాగిన్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ, ఆర్డీవోలకు కేటాయించారు.

**సక్సెషన్ క్లియర్ ఆర్డీవో పరిధిలోనే**

ధరణి పోర్టల్ అందుబాటులోకి వచ్చిన నాటి నుంచి సక్సెషన్ దరఖాస్తు క్లియర్ కలెక్టర్ పెట్టడంతో అనేక మంది ఇబ్బంది పెట్టారు. వారసత్వంగా వచ్చే భూములను కూడా పొందే పరిస్థితి లేకుండా ప్రభుత్వం ఆప్షన్లు పెట్టింది. ఒక్కో కలెక్టర్ ఒక్కో విధంగా ఆప్షన్లకు కండీషన్లు పెట్టారు. అందులో సక్సెషన్ ఆప్షన్ కు లీగల్ హైర్ ధ్రువీకరణ పత్రం, భూమి ఏ విధంగా సక్రమించిందో పహాణీలు, పంచాయతీ కార్యాలయంలో నోటిఫికేషన్ వేసినట్లు కార్యదర్శి సంతకం లాంటి విషయాలు తప్పకుండా నివేదికకు జత చేయాలని చెప్పడంతో ఏ ధ్రువీకరణ పత్రం లేకపోయినా రిజెక్ట్ అయ్యే పరిస్థితి ఉంది. దీంతో బాధితులు కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయిన పరిస్థితులున్నాయి. ఇప్పుడైనా ఆర్డీవో కి ఇచ్చిన అధికారాలతో సక్సెషన్ సాఫీగా సాగుతుందా? లేదా? అనే అనుమానాలున్నాయి. తల్లిదండ్రులు సంపాదించిన భూములను తమ పేర్లపై దక్కించుకోలేని దౌర్భగ్యం ధరణితో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**అదనపు కలెక్టర్ ఈ ఆప్షన్లకు ఫైనల్**

ధరణి పోర్టల్ ప్రారంభించినప్పటి నుంచి తహశీల్దార్ నుంచి నేరుగా కలెక్టర్ కు రిపోర్ట్ పంపిస్తే అప్రూవల్, రిజెక్ట్ ఉండేవి. కానీ తర్వాత ఆర్డీవో ద్వారా దరఖాస్తుల నివేదికలు పంపాలనే నియమం పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అదనపు కలెక్టర్ రెవెన్యూ రికమండ్ చేస్తే తప్ప కలెక్టర్ నిర్ణయం తీసుకోవద్దనే నియమం పెట్టారు. ఇప్పుడు ఏకంగా అదనపు కలెక్టర్ కే మూడు ఆప్షన్లు ఫైనల్ నిర్ణయం తీసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. అందులో పెండింగ్ మ్యుటేషన్, కోర్టు కేసు పీపీబీ, నాలా లేదా హౌస్ సైట్ మాడ్యూల్ దరఖాస్తులపై నివేదిక ఆధారంగా పూర్తిస్థాయి నిర్ణయం తీసుకునే అవకాశం కల్పించారు. ఈ ఆప్షన్లు ఇప్పటికే చేర్పులు మార్పులు చేసినట్లు రెవెన్యూ అధికారులు వివరించారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి



మావోయిస్టులు చనిపోయినట్లుగా తెలుస్తోంది. కాల్పులు జరుపుతున్న మావోయిస్టులను మట్టుబెట్టేందుకు బలగాలు మోహరించాయి. కాగా తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల దుశ్చర్యలు రోజు రోజుకూ ఎక్కువవుతున్నాయి. మావోయిస్టులు మరోసారి అలజడి సృష్టించారు. మావోయిస్టులు తమ ప్రాబల్యాన్ని వరసగా పెంచుకుంటూపోతున్నారు. తాజాగా తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టులు మరో దుశ్చర్యానికి పాల్పడ్డారు. తెలంగాణలోని ములుగు జిల్లా వాజేడు మండలంలో మావోయిస్టులు ఘాతుకానికి ఒడిగొట్టారు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఉయిక రమేష్, అతని సోదరుడు అర్జున్‌ను ఇన్‌ఫార్మర్ల నెపంతో మావోయిస్టులు అతి కిరాతకంగా నరికి చంపారు. వాజేడు మండల కేంద్రంలోని పెనుగోలు కాలనీలో నివాసం ఉంటున్న ఇరువురిని గురువారం నరికి చంపారు. గురువారం అర్ధరాత్రి మారణాయుధాలతో ఇంట్లోకి చొరబడి కుటుంబ సభ్యుల ముందే నరికేశారు. ఈ సంఘటనలో అర్జున్ అక్కడిక్కడే మృతి చెందగా రమేష్ కొన ఊపిరితో ఉండగా గ్రామస్తులు 108లో ఏటురునాగారం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. వాజేడు - వెంకటాపురం ఏరియా కార్యదర్శి శాంతక్క పేరిట మృతదేహాల వద్ద మావోయిస్టులు లేఖలను వదిలారు. ఏజెన్సీలో ఇన్‌ఫార్మర్ల పేరుతో మావోయిస్టులు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక మావోయిస్టుల దుశ్చర్యతో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు.

**ఈ సంఘటనపై పోలీసుల ఆరా**

ఇదిలావుండగా ఈ సంఘటనకు పాల్పడిన వారు ఎవరై ఉంటారన్న ప్రశ్న పోలీసుల్లో చర్చానీయాంశంగా మారింది. మావోయిస్టు క్యాడర్ ప్రత్యక్షంగా ఈ ఘటనకు పాల్పడిందా లేక వారి అనుచర మిలిటెంట్లు, సానుభూతి పరులుగానీ ఈ ఘటనకు పాల్పడి ఉంటారా అన్న అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ సంఘటనకు ముందు కొన్ని రోజుల ముందు ఘటనా పరిసర ప్రాంతాల్లో మావోయిస్టు కదలికలు ఏమైనా ఉన్నాయా, ఏమైనా సమావేశాలు నిర్వహించారా అన్న అంశాలపై ఆరా తీస్తున్నారు. గతంలో మావోయిస్టులతో కలిసి పనిచేసి పలు ఘటనల్లో పాల్గొన్న వారిపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు.

**మావోయిస్టులను నిర్మూలించేందుకు వేగంగా చర్యలు**

మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా 2026, మార్చిలో నెలలోపు దేశంలో మావోయిస్టులు లేకుండా చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ద్వయం లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఆ క్రమంలో ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులను నిర్మూలించారు. జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, మధ్యప్రదేశ్, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోనూ కేంద్ర ప్రభుత్వం వరుసగా చర్యలు చేపడుతోంది. కానీ ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ప్రభావం కొద్దిగా ఉంది. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. దీంతో ఇటీవల కాలంలో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో వరుస ఎన్ కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. దాంతో మావోయిస్టులకు వరుస దెబ్బ మీద దెబ్బ పడుతుంది. ఇంకోవైపు మావోయిస్టులు లొంగిపోవాలని కేంద్రప్రభుత్వం ఇప్పటికే పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. జన జీవన స్రవంతిలో కలిసి దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని మావోయిస్టులను రాష్ట్ర ప్రభుత్వాలు సైతం సూచించిన విషయం విధితమే.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై బీఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ

మొదటి పేజీ తరువాయి

షాక్ ఇచ్చినట్లైందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. గతేడాది నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్ లు ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. ఈ చర్యను తప్పుపట్టిన బీఆర్ఎస్ పార్టీ వాళ్లు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఉల్లంఘించారని, వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ను కోరారు. ఈ అభ్యర్థన స్పీకర్ దగ్గర పెండింగ్ లో ఉండగానే త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశించాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందలు హైకోర్టును ఆశ్రయించారు. వీరితో పాటు దానం నాగేంద్ర పార్టీ ఫిరాయించారని, అతనిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సైతం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ బెంచ్ నెల రోజుల క్రితం తీర్పు వెలువరించింది. అనర్హత కోరుతూ చేసిన అభ్యర్థనలు ఇంకా తన ముందుకు రాలేదని స్పీకర్ తెలపడంతో పార్టీలు మారిన ప్రజాప్రతినిధులకు సంబంధించిన దస్త్రాలను స్పీకర్ ముందుంచాలని సూచిస్తూ అసెంబ్లీ కారదర్శికి హైకోర్టు అదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ అసెంబ్లీ కారదర్శి హైకోర్టును తిరిగి ఆశ్రయించగా విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్ తాజాగా తీర్పు వెలువరించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ వ్యవహారాలకు సంబంధించి తుది నిర్ణయాధికారం స్పీకర్ దే నని స్పష్టం చేసింది. అయితే పార్టీ ఫిరాయింపుల నిరోధఖ చట్టం, షెడ్యూల్ 10 ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించింది. ఐదేళ్ల గడువున్న నేపథ్యంలో స్పీకర్ నిర్ణయాల్ని నిర్దేశించలేమని తేల్చి చెప్పింది. తాజా తీర్పుతో రెండు రాజ్యాంగ వ్యవస్థల మధ్య అధికార విభజన ఉంటుందని, ఒక వ్యవస్థలోకి మరో వ్యవస్థ జోక్యం చేసుకోవడం కుదరదని స్పష్టం చేసినట్లైంది.

## స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం

మొదటి పేజీ తరువాయి

స్పీకర్‌ని ఆదేశించే అధికారం కోర్టుకు లేదని వాదించారని కేటీఆర్ గుర్తు చేశారు. రీజనబుల్ పీరియడ్‌లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారని, రీజనబుల్ పీరియడ్ అంటే మూడు నెలలు అని మణిపూర్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో స్పష్టంగా ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మరోవైపు, గురుకులాల్లో పురుగుల అన్నం అంటూ రేవంత్ సర్కారుపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. నీలి మేఘాల్లో సీఎం రేవంత్ నీలి నీడల్లో గురుకులాల భవిష్యత్తు. పట్టెడు అన్నం కోసం విద్యార్థుల పోరాటం-మూసీ ముడుపుల కోసం రేవంత్ ఆరాటం. కంచం లో పురుగులు, కాటేసే పాములు, కారణం లేని మరణాలతో విద్యార్థుల పోరాటం అదానితో దోస్తీ, అల్లుడి ఆస్తుల కోసం రేవంత్ ఆరాటం అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కనీస వసతులు లేక, సరిపడా మరుగుదొడ్లు లేక, అనారోగ్యాలతో విద్యార్థుల పోరాటం - లగచర్ల పై లాఠీ విరిచి, రైతుల నడ్డి విరిచి ఫార్మా పేరుతో భూదందాకై రేవంత్ ఆరాటం. పురుగుల అన్నం తిని అంబులెన్స్‌లో విద్యార్థులు- పంచభక్ష పరమాన్నాలు తిని హెలికాప్టర్ లో రేవంత్, మంత్రుల షికార్లు. మూసీలో లక్షల కోట్లు కుమ్మరిస్తున్న ముఖ్యమంత్రి-విద్యార్థి కడుపుకు నాణ్యమైన బుక్కెడు బువ్వ కోసం ఖర్చుపెట్టవా? అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. ఇది ఇలావుంటే, తెలంగాణలో కేసీఆర్ వల్లే తెలంగాణలో బ్లూ రెవల్యూషన్ వచ్చిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. దాచేస్తే దాగని సత్యం - చెరిపేస్తే చరగని చరిత్ర: కేసీఆర్ తెలంగాణ లో సాధించి "నీలి విప్లవం" (Blue revolution). 2016-17 లో 1.93 లక్షల టన్నుల చేపల పెంపకం నుండి 2023-24 గు కు 4.39 లక్షల టన్నులు ఎగబాకిన వైనం. తెలంగాణ చేపల పెంపకం లో ఉత్తమ "ఇన్ ల్యాండ్ స్టేట్" గా అవార్డు కైవసం చేసుకోవడం కేసిఆర్ విజయం.

## టొమాటో గ్రాండ్ ఛాలెంజ్ కింద 28 ప్రాజెక్ట్‌ల ప్రభుత్వం ఎంపిక




న్యూ ఢిల్లీ, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): టొమాటో వాల్యూ చైన్‌లోని క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం టొమాటో గ్రాండ్ ఛాలెంజ్ కింద 28 ప్రాజెక్ట్‌లను ఎంపిక చేసింది. న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరే మాట్లాడుతూ గత సంవత్సరం టొమాటో గ్రాండ్ ఛాలెంజ్ ప్రారంభించామని, విద్యార్థులు, అధ్యాపకులు, పరిశ్రమలు మరియు స్టార్టప్‌ల నుండి వెయ్యి 376 ఆలోచనలు వచ్చాయని తెలిపారు. అందులో 28 ఐడియాలను ఎంపిక చేసి ఫండ్, మెంటార్‌షిప్ పొందినట్లు ఆమె తెలిపారు. ప్రీ-ప్రొడక్షన్ నుండి పోస్ట్-హార్వెస్ట్ వరకు మరియు ప్రాసెసింగ్ నుండి మార్కెట్ ఇంటెలిజెన్స్ వరకు టొమాటో విలువ గొలుసు అంతటా క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడానికి గొప్ప సవాలును తీసుకువచ్చినట్లు ఎంఎస్ ఖరే తెలిపారు.

## జీహెచ్ఎంసీలో హైడ్రా భాగం కాదు

హైదరాబాద్, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): జీహెచ్ఎంసీలో హైడ్రా భాగం కాదని సెపరేట్ వింగ్ అని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ వెదర్, క్లైమెట్ సర్వీసెస్ పై స్టేక్ హోల్డర్స్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ మరో 27 మున్సిపాలిటీల పరిధిలోనూ హైడ్రా పనిచేస్తుందని అన్నారు. ఐఎండీతో కలిసి హైడ్రా పనిచేస్తుందని ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనుమరుగైన చెరువులపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను అధికారులు నిర్ణయించారు. ఇకపై చెరువులు అన్యాక్రాంతం కాకుండా హైడ్రా చీఫ్ రంగనాథ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రాకు మొదటి కమిషనర్‌గా ఉండటం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే మొదటి సారి హైడ్రా లాంటి వ్యవస్థను తెలంగాణలో తీసుకొచ్చారని అన్నారు. కేవలం జీహెచ్ఎంసీలో మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న మరో 27 మునిసిపాలిటీల పరిధిలో హైడ్రా పనిచేస్తుంది.. వాటర్ బాడీస్, గవర్నమెంట్ ల్యాండ్స్, పబ్లిక్ అసెట్స్, లేక్స్ ఆక్రమణలకు గురవుతున్నాయి వాటికోసం హైడ్రా పనిచేస్తుందని కీలక ప్రకటన చేశారు.

## లోక్ మంథన్ కళా ప్రదర్శనను ప్రారంభించిన రాష్ట్రపతి



హైదరాబాద్, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన లోక్ మంథన్ అంతర్జాతీయ కళా ప్రదర్శనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాల్గొన్న గవర్నర్ విష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. భారత సంస్కృతికి ఎన్నో కుట్రలను తట్టుకుని నిలబడిన ఘనమైన చరిత్ర ఉన్నదని తెలిపారు. భాషలు, సంస్కృతులు, జీవన విధానాలు ఇలా ఎన్నో రంగాల్లో భిన్నత్వంలో ఏకత్వమున్న దేశమని కొనియాడారు. దేశ సమైక్యతను ముందుకు తీసుకెళ్లడంలో ఈశాన్య రాష్ట్రాలతో పాటు ప్రతి రాష్ట్రం కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు. లోకమంథన్ - 2024 కార్యక్రమం ఈ దిశగా మనకు మరింత మార్గదర్శనం చేసి ముందుకు నడుపుతుందనే విశ్వాసం నాకుందని తెలిపారు. విదేశీ కుట్రలు తట్టుకుని నిలబడిన మనం ఐకమత్యంతో, సామరస్యంతో దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## చిన్నారులకు గుండెపోట్లు ఎందుకు

గుండెపోటు గతంలో వృద్ధుల వ్యాధిగా పరిగణించేవారు. కానీ ఇప్పుడు 10 ఏళ్ల లోపు పిల్లలు హఠాత్తుగా చనిపోతున్నారు. 20 నుంచి 40 ఏళ్ల యువకులు కూడా గుండె పోటు బారిన పడుతున్నారు. ప్రతి ఐదుగురు రోగులలో ఒకరు 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు ఉండటం గమనార్హం. గుండెకు శత్రువులు.. రక్తపోటు, మధుమేహం. కానీ, ఇటీవలి కాలంలో ఈ రెండు సమస్యలూ లేకపోయినా గుండెపోటు బారినపడుతున్నారు చాలామంది. దీనికి ప్రధాన కారణం మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లోపించడం, వ్యాయామం లేకపోవడం. గత పదేండ్లలో ఆహారపు అలవాట్లు చాలా మారి పోయాయి. తాజా కూరగాయలు, పండ్లు తీసుకొనే అలవాటు తగ్గిపోయింది. డీప్ ఫ్రై చేసిన పదార్థాలు, బేకరీ ఐటమ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ ఆరగించడం ఫ్యాషన్‌గా మారింది. దీనివల్ల బరువు పెరుగుతున్నది. కొలెస్ట్రాల్, షుగర్ స్థాయిలూ హద్దుమీరుతున్నాయి.అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్‌కు ప్రధాన కారణం.. బరువు పెరగడమే. ఒక వ్యక్తి సాధారణ స్థాయి కంటే ఎక్కువ బరువు ఉన్నాడంటే దాన్ని బీపీ, షుగర్‌లకు ప్రారంభ దశగా భావించాలి. ఊబకాయం హఠాత్తుగా రాదు. బరువు క్రమంగానే పెరుగుతుంది. తొలి దశలోనే నియంత్రించడం ఉత్తమం.శారీరక శ్రమ తగ్గిపోయింది. వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల చాలామంది గంటల తరబడి కదలకుండా పనిచేస్తున్నారు. సమయాభావం సాకుతో హెల్త్ చెకప్‌లకు దూరం అవుతున్నారు. దీంతో యువతలో బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ స్థాయులు పెరిగిపోతున్నాయి. అంతిమంగా గుండెపోటుకు దారితీస్తున్నాయి. కొన్నిసార్లు మితిమీరిన కసరత్తూ ఓ కారణం కావచ్చు. యువతరం గుండెచుట్టూ కాపుకాసిన శత్రువులు ఇవే..గుండె పోటు వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. జిమ్‌లో గుండెపోటు రావడం, వంటి వార్తలు వస్తున్నాయి.. హైపర్ట్రోఫిక్ కార్డియోమయోపతి అనేది ఒక వైద్య పరిస్థితి. ఇది జన్యుపరమైన వ్యాధి. ఈ స్థితిలో యువత తరచుగా ఆడుతూ, జిమ్ చేస్తూ గుండెపోటుతో మరణిస్తున్నారు. ఇది గుండె కండరాలు గట్టిపడటానికి కారణమయ్యే పరిస్థితి.సాధారణంగా ఇది పేలవమైన జీవనశైలి కారణంగా జరుగుతుంది. గుండె కండరాలు మందంగా ఉండడం వల్ల గుండెకు రక్తాన్ని పంప్ చేయడం కష్టమవుతుంది. గుండె గదుల గోడలు మందంగా, గట్టిపడతాయి. రక్త పరిమాణాన్ని తగ్గిస్తాయి. హైపర్ట్రోఫిక్ కార్డియోమయోపతి పరిస్థితి ఉన్న కొందరిలో లక్షణాలు కనిపించవు. మరికొందరికి వ్యాయామం చేసేటప్పుడు లక్షణాలు కనిపించవచ్చు.కొందరిలో రక్తనాళం అప్పటికే గట్టిగా ఉన్నప్పుడు లక్షణాలు కనిపిస్తాయి. వారికి సాధారణంగా ఛాతీ నొప్పి లేదా శారీరక శ్రమతో అసౌకర్యం ఉంటుంది. గుండె కొట్టుకోవడం అసాధారణంగా మారుతుంది. విపరీతమైన అలసట ఏర్పడుతుంది. వారు స్పృహ కోల్పోయి ఎక్కడయినా పడిపోతారు. కానీ ప్రతిసారీ జన్యు పరంగా మాత్రమే గుండెపోటుకు కారణం కాదు. ఇతర కారణాలు కూడా ఉంటాయి. మధుమేహం ఇప్పుడు ప్రారంభ గుండెపోటుకు ప్రధాన ప్రమాద కారకంగా అభివృద్ధి చెందుతోంది. మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే, మీకు గుండె జబ్బులు వచ్చే అవకాశం లేనివారి కంటే 4 రెట్లు ఎక్కువ. అధిక రక్త చక్కెర స్థాయి మీ రక్తనాళాలను దెబ్బతీస్తుందనేది వాస్తవం. క్రమంగా, ధమనులలో కొవ్వు పేరుకుపోయే అవకాశాలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ వంటి ఇతర వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ రోజుల్లో అధిక రక్తపోటు సమస్య వృద్ధుల కంటే యువతలోనే ఎక్కువగా కనిపిస్తోంది. అధిక రక్తపోటు కారణంగా, గుండె కండరాలు మందంగా మారుతాయి , అది సరిగ్గా పనిచేయదు. ఇది రక్తనాళాన్ని కూడా దెబ్బతీస్తుంది , ప్రక్రియలో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు ఆరోగ్యంగా ఉండవచ్చు. కానీ మీ బరువు అవసరమైన దానికంటే ఎక్కువగా ఉంటే, మీరు మీ అన్ని అవయవాలపై ఎక్కువ పని చేయడానికి ఎక్కువ ఒత్తిడి తెస్తున్నారు. ఇందులో మీ హృదయం కూడా ఉంటుంది. మీరు వేగంగా లేదా ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తినడం అలవాటు చేసుకోవడం వల్ల చాలా మంది లావుగా మారతారు. మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం, నూనెలో వేయించిన పదార్థాలు తినడం ద్వారా రక్త నాళాలలో తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ లేదా చెడు కొలెస్ట్రాల్ చేరడం వేగవంతం చేస్తుంది. అందుకే ఫైబర్ అధికంగా ఉండే పండ్లు , కూరగాయలు మీ ప్లేట్‌లో ఎక్కువ భాగం ఉండేలా చూసుకోండి యువకులలో గుండెపోటుకు ప్రధాన ప్రమాద కారకం సిగరెట్. ధూమపానం చేయని వారితో పోలిస్తే రోజుకు ఒక ప్యాక్ తాగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం రెట్టింపు అవుతుంది. సిగరెట్ పొగలోని రసాయనాలు రక్తం చిక్కగా , ధమనుల లోపల గడ్డలను ఏర్పరుస్తాయిజిమ్ , వ్యాయామం కూడా బాధ్యత వహిస్తాయి: చాలా మంది ప్రజలు తమ శరీర ఆకృతిని పొందడానికి జిమ్‌కు వెళ్తున్నారని భావిస్తారు, అయితే చాలా మంది జిమ్ ట్రైనర్‌లకు అర్హత లేదని కొట్టిపారేయలేము. వారికి ఆరోగ్య పరిస్థితి, వ్యాయామం గురించి తెలియదు. ప్రతిరోజూ ఎక్కువ జిమ్ చేయమని వారు మీకు సలహా ఇస్తున్నారు, ఇది మీకు సరికాదు.ఇదే కాకుండా, చక్కెర, సంతృప్త కొవ్వు , మీ గుండెకు హాని కలిగించే అనేక ఇతర టాక్సిన్స్ కలిగి ఉన్న అనేక ప్రోటీన్లను తీసుకోవాలని మీకు సలహా ఇస్తారు.ఎప్పటికప్పుడు స్క్రీనింగ్ పరీక్షను పూర్తి చేయండి కుటుంబ చరిత్రను ఎప్పుడూ విస్మరించవద్దు.. జిమ్ మెంబర్‌షిప్‌ని మీ మెడికల్ టెస్ట్‌కి జత చేయాలి. అర్హత కలిగిన జిమ్ ట్రైనర్‌ని మాత్రమే ఎంచుకోండి.

# విద్యా వ్యవస్థను బలోపేతానికి జిల్లాలో చర్చా వేదికలు

### రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి






జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కమీషన్ జిల్లాలలో చర్చా వేదికలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర విద్యా విధానంపై ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు, తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర వర్గాల ప్రజలతో చర్చా, సూచనలు మరియు సలహాల స్వీకరణ, కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా కమిషన్ పదవీ బాధ్యతలు చేపట్టి రెండు నెలల నెలలు అయిందని, ఇప్పటి వరకు దాదాపు 70 సమావేశాలు నిర్వహించామని తెలిపారు. టీచర్స్, లెక్చరర్స్, యూనివర్సిటీ ఫ్యాకల్టీలతో పాటు క్షేత్రస్థాయిలో పర్యటనలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనల్లో ప్రభుత్వ పాఠశాలలో పాటు కేంద్రీయ విద్యాలయాలు, యూనివర్సిటీలు, కార్పొరేట్ స్కూల్స్, కాలేజెస్ పర్యతుస్తున్న ట్లు తెలిపారు. పర్యటనల ముఖ్య ఉద్దేశం ఈ రోజు విద్యా పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, గత పాలకులు చేసినటువంటి అరాచకాలు వలన విద్యా వ్యవస్థ దెబ్బ తిందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలు విద్యా విధానం నాశనమైం దని తెలిపారు. దేశంలో ప్రతి రెండు మూడు సంవత్సరాలకు చేసే సర్వేలలో 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మొత్తం మొత్తం పరిశీలించగా మన రాష్ట్రం యొక్క ర్యాంకు విద్యా విధానంలో 32 స్థానంలో ఉందని తెలిపారు. దాన్ని బట్టి మన విద్యా వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిన క్రమంలో భాగంగా ఏ విధంగా విధాన పరమైన నిర్ణయాలు చేస్తే బాగుంటుంది, విధానాలు అమలు చేయాలో క్షేత్రస్థాయి లో పర్యటించి విధివిధానాలు రూపొందించాలని విద్యా కమిషన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. కమిషన్ చాలా సీరియస్ గా స్టడీ చేస్తున్నట్టు ఆయన స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థ యొక్క పనితీరును పక్క రాష్ట్రాలు, విదేశాల్లో కూడా పర్యటిస్తూ అధ్యయనం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కేరళ, ఢిల్లీ, తమిళనాడు వంటి రాష్ట్రాలలో పర్యటిస్తూ విద్యను ఏ విధంగా బలోపేతం చేస్తే బాగుంటుందని సీరియస్ గా స్టడీ చేసి ప్రభుత్వానికి ఒక పాలసీ అందజేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ విధంగా చర్చా వేదిక నిర్వహించడం వల్ల మీ యొక్క సలహాలు, సూచనలు అభిప్రాయాలను కూడా పరిగమణలోకి తీసుకొని ఒక మంచి విద్యా పాలసీ రూపకల్పంలో మీరందరూ భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఫీడ్ బ్యాక్ లో మీరిచ్చిన సలహాలు సూచనలు విద్యావ్యవస్థ ఆయుధాలను పేర్కొన్నారు. మన రాష్ట్రంలో గద్వాల జిల్లా చాలా వెనుకబడి ఉందని, అందుకనే అక్కడ నుండే ఈ చర్చా వేదికలు ప్రారంభించామని, తరువాత స్థానాల్లో భూపాలపల్లి, ములుగు జిల్లాలు అత్యంత వెనుకబడి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అందుకనే వెనుకబడిన ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలలో ఇలాంటి చర్చా వేదిక నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఇక్కడ మీరు మాట్లాడొచ్చో మాట్లాడకూడదు అని కాదని ఒక మంచి పాలసీ రూపకల్పనలో మీరు భాగస్వాములు అవుతున్నారని అన్నారు. ప్రభుత్వపరంగా మీరు ఎంప్లాయిస్ అయినా పర్వాలేదు, ప్రభుత్వ టీచర్స్ అయినా పర్వాలేదు సలహాలు సూచనలు అందజేయాలని సూచించారు. నాణ్యమైన విద్యా విధానం అమలుకు మీరిచ్చే సలహాలు సూచనలు చాలా అమూల్యమైన వని తెలిపారు. ఇలాంటి చర్చా వేదుకలు నిర్వహణ వల్ల మంచి మంచి ఐడియాలు వస్తాయని తద్వారా ఒక మంచి పాలసీ రూపకల్పనకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. చర్చ కొచ్చిన ప్రతి అంశాన్ని నమోదు చేసుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర మీ తరపున మాట్లాడేందు కు మాకు అవకాశం కల్పించారని ఆయన తెలిపారు. మీ యొక్క అందరి, సలహాలు సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేందుకు ఇదొక అవకాశమని వచ్చునందుకు ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగాన్ని అభినందిం చారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో విద్యావ్యవస్థలో ప్రీ ప్రైమరీ విద్య నుండి ఉన్నత విద్య వరకు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య బోధన, నైపుణ్య మైన శిక్షణ, ఉపాధి కల్పన కోసం అందరికీ జీవితకాల అభ్యాసనాన్ని ప్రోత్సహించి విద్యలో నూతన సంస్కరణలు తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఉపాధ్యాయులకు అధ్యాపకులకు, మండల విద్యాశాఖ అధికారులకు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు, విద్యార్థులకు స్వాగతం పలికారు. జిల్లాలో మొత్తం పాఠశాలలు 541 మొత్తం విద్యార్థులు 46862 దీనిలో ప్రభుత్వ పాఠశాలలు(ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్) 432, కేజీబీవీలు 11, మోడల్ స్కూల్స్ 6 యుఆర్ఎస్ 1 ఉన్నాయని, ఈ మొత్తం 450 పాఠశాలలో 19500 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ఇతర ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు 23 ఉన్నాయని, అందులో జ్యోతిబాపూలే పాఠశాలలు 5, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు 2, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు 2, ఆశ్రమ స్కూల్స్ 7, టీ డబ్ల్యు పిఎస్ 6, మైనారిటీ గురుకులం 1 ఉన్నాయని వీటిలో 5689 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ యాజమాన్యంలో నడిచే టువంటి పాఠశాలలు 68 ఉన్నాయని వీటిలో 20955 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్ 432 పాఠశాలలు 1829 పోస్టులు మంజూరయ్యాయని అందులో 1606 మంది ఉపాధ్యాయులు పనిచేయుచున్నారని, 223 ఖాళీలు ఉన్నాయని వివరించారు. అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ఈ సంవత్సరం ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు రెండు జతల ఉచిత యూనిఫామ్ లను అందించడం జరిగిందని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు జ్యోత్స్నా రెడ్డి మాట్లాడుతూ చర్చ కు వచ్చిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటామని, మంచి సలహాలు, సూచనలు ఇచ్చారని అభినందించారు. వెంకటేష్ మాట్లాడు తూ 10 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థ దెబ్బతిన్నదని తెలిపారు. నిర్వీర్యమైన వ్యవస్థను బాగు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచన విధానం, ప్రత్యేక దృష్టి తో సమూల మార్పు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏర్పాటు చేసిన కమిషన్ ప్రతి నిత్యం సంస్థలతో, అనుభజ్ఞులతో సమాలోచనలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. ఎస్సి, ఎస్టీ, బిసి మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు వల్ల ఇతర వర్గాల్లో తత్సం బందాలు ఉండటం లేదని ఆ కోణంలోనే ఆలోచన చేసి సమీకృత పాఠశాలలు నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సమీకృత పాఠశాలల్లో అన్ని వర్గాల విద్యార్థులకు అవకాశం కల్పించి విద్యాబుద్ధులు కల్పనకు 28 పాఠశాలలు నిర్మాణానికి అంకురార్పణ జరిగినట్లు తెలిపారు. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నాలెడ్జ్ ఈజ్ పవర్ అని, రాష్ట్రంలో నాణ్యమైన విద్యా విధానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చర్చా వేదికలో ప్రత్యేక ఆకర్షణగా మహాదేవపూర్ జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయి ప్రదీప్తిక, అన్విత మహా దేవపూర్ జడ్పి ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు సాయి ప్రదీప్తిక, అన్విత నేత్రావదానం వీక్షించిన చైర్మన్, జిల్లా కలెక్టర్, కమిటీ సభ్యులు అభినందించారు.



హాజరైన ఉపాధ్యాయులు, తలకి తల్లితండ్రులు, వక్తలు మాట్లాడుతూ రవాణా సౌకర్యాలు, మౌలిక సదుపాయాల లేమి వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థుల తల్లితండ్రులు ఆసక్తి చూపడం లేదని తెలిపారు. రీడింగ్ రూములు ఏర్పాటు, డ్రిల్ పిరిడ్, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నతస్థాయిలో ఉన్న వ్యక్తులచే విద్యార్థులకు మోటివేష న్ తరగతులు నిర్వహించాలని తెలిపారు. ఐఐటి, జే ఈఈ, మెడిసిన్ వంటి ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు మెటీరియల్ అందించాలని సూచించారు. వైకల్యం ఉన్న విద్యార్థులకు ప్రత్యేక సిబ్బంది నియామకాలు చేపట్టాలని, అలాంటి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు కల్పించాలని తెలిపారు. కంప్యూటర్, సైన్స్ ల్యాబ్స్ సౌకర్యాలు ఉండాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం అల్పాహారాన్ని ఇవ్వాలని, ఇంటర్ లో మధ్యాహ్నం భోజనం అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో స్కిల్స్ వెలికి తీసేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అపుడే ప్రభుత్వ పాఠశాలలు ప్రయివేట్ పాఠశాలలుకు ధీటుగా ఫలితాలు సాధిస్తాయని పేర్కొన్నారు. ఈ చర్చా వేదికలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డిపిఆర్వో శ్రీనివాస్, ఎస్సి, బిసి సంక్షేమ అధికారులు సునీత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్లు మన ఆత్మగౌరవం

### – ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలి
### – జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్




మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు అధ్యక్షతన ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం, వాటర్, శానిటేషన్, సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి వాటర్ శానిటేషన్ మిషన్ సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల వినియోగించుకోవాలని, ప్రతి గ్రామపంచాయతీ నుండి మరుగుదొడ్ల నిర్వహణలో ఉన్న ఉత్తమ టాయిలెట్స్ ను గుర్తించి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను డిసెంబర్ 10 వరకు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మరుగుదొడ్లను వినియోగించుకోవాలని, మన మరుగుదొడ్లు– మన ఆత్మగౌరవం అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో ఉత్తమ సానిటేషన్ వర్కర్లను గుర్తించి సన్మానించడం జరిగింది. నూతనంగా మరుగుదొడ్లు నిర్మించుకునే వారికి అనుమతి పత్రాలను మంజూరు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డి ఆర్ డి ఓ, ఎస్బిఎం కన్సల్టెంట్ శ్రావణ్, రవికుమార్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ గా విజయభాస్కర్ రెడ్డి



### మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

ఆత్మకూర్, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ గా ఆత్మకూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది వై తిప్పారెడ్డి కుమారుడు వై విజయ భాస్కర్ రెడ్డి ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తరపున వాదించడానికి ఎన్నికల కావడం పట్ల ఆత్మకూర్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయనకు సన్మానం చేశారు.ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్లు మండ్ల రామకృష్ణ, అశ్విన్ తిరుపతయ్య, డబ్బా రాములు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కార్పొరేట్ సంస్థల ప్రతినిధుల రాక

### – తండాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



గోవిందరావు పేట, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): నేడు 50 కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు రామ్ నగర్ గ్రామ పంచాయితీ, ఎల్బి నగర్, మాన్య తండా లను సందర్శించనున్నారని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శుక్రవారం గోవిందరావు పేట మండలంలోని రాం నగర్ గ్రామ పంచాయితీ, పరిదిలోని ఎల్ బి నగర్, మాన్య తండా లను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోవిందరావు పేట మండలం లోని రామ్ నగర్ గ్రామ పంచాయితీ, ఎల్ బి నగర్, మాన్య తండా లను శనివారం దాదాపు 50 కార్పొరేట్ సంస్థ ప్రతినిధులు సందర్శించనున్న నేపథ్యంలో గ్రామ సభలు ఏర్పాటు చేయుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మండల అధికారులను ఆదేశించారు. గ్రామములలో కావాల్సిన వాటర్ ట్యాంకు, స్ట్రీట్ లైట్స్ తదితర సౌకర్యాలు, గ్రామ ప్రజలకు కావాల్సిన ఇంకా ఇతర సౌకర్యాల గురించి గ్రామ సభలో కార్పొరేట్ సంస్థ ప్రతినిధులకు తెలియ పర్చుటకు ప్రజలకు అవగాహన కల్పించి గ్రామ సభలకు హాజరు కావాల్సిందిగా తెలియ పరచాలని సూచించారు. ఈ కార్యక్రమములో నిర్మాన్ సంస్థ సతీష్, దేవిడ్, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపిడిఓ జవహర్ రెడ్డి, ఎంపిఓ శరత్, పంచాయితి సెక్రటరీ స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్లు రికవరీ




### బాధితులకు అందజేసిన ఎస్ఐ నరేందర్

ఆత్మకూర్, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం జూరాల గ్రామానికి చెందిన గుమ్మడాల లక్ష్మి, నేరేడుగం గ్రామానికి చెందిన తిమ్మప్ప,దుప్పల్లి శంకర్ వివిధ కారణాల చేత తమ ఫోన్లను పోగొట్టుకోవడం జరిగింది. వెంటనే ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా శుక్రవారం రోజు ఆత్మకూరు పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో అప్లికేషన్ ద్వారా బాధితుల ఫోన్లను రికవరీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా తమ యొక్క మొబైల్ ఫోన్లను పోగొట్టుకునే ఎడల లేదా దొంగలించిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో తమ ఫోన్ యొక్క వివరాలు నమోదు చేయవలసిందిగా తెలిపారు.

# 18 సం. నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి




ములుగు జిల్లా, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): 01 జనవరి 2025 నాటికి 18 సం. నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ములుగు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోరడమైనది. ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం స్వేప్ జిల్లా నోడల్ అధికారి డిఆర్డిఓ/ అదనపు జిల్లా కలెక్టర్, (స్థానిక సంస్థలు ) ఎం సంపత్రావు, స్వేప్ సెల్ఫీ పాయింట్ను తయారు చేసి 18 సం. నిండిన యువతీ, యువకులకు, అంగవైకల్యకులు, ట్రాన్స్ జెండర్స్ మరియు ప్రజలకు అవగా హన కల్పించడం కోసం కలెక్టర్ కార్యాలయంలో నెలకొల్పడం జరిగింది. నేను ఓటరుగా నమోదు చేసుకున్నాను మరి మీరో అనే సెల్ఫీ పాయింటు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ములుగు జిల్లా దివాకర్ టిఎస్, ఐఎఎస్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశానుసారంగా 01-01-2025 తేదీ నాటికి ఎవరైతే 18 సం. నిండిన యువతీ, యువకులకు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని తేది 28-11-2024 వరకు స్పెషల్ డ్రైవ్ ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా వారు ప్రజలకు అవకాశం కల్పించడమైనదని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో స్వేప్ జిల్లా నోడల్ అధికారి మరియు నియోజక వర్గ నోడల్ అధికారి ఆధ్వర్యంలో జిల్లాలోని డిగ్రీ కళాశాల, ప్రధాన రహదారి కూడలి మరియు సంతలలో ప్రజలకు వివిధ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఎవరైతే 18 సం. నిండినాయో వారు ఓటరుగా ఫాం 6 ద్వారా నమోదు చేసుకోవాలని సూచిస్తూ తేది 23-11- 2024 (శనివారం) మరియు తేది 24-11-2024 (ఆదివారం) రెండు రోజులు స్పెషల్ కాంపెనింగ్ ద్వారా ప్రతీ పోలాంగ్ కేంద్రం/%దీూాం%పాయింట్లో ఉదయం 10 గంటల నుండి 18 సంఎఎ లు 01-01- 2025 నాటికి నిండిన ప్రతీ యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని వియోగెంచుకొని జిల్లాఓటు శాతాన్ని పెరిగేవిధంగా కృషి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేప్ జిల్లా నోడల్ అధికారి డిఆర్డిఓ /అదనపు జిల్లా కలెక్టర్, (స్థానిక సంస్థలు ) ఎం.సంపత్అవు మరియు నియోజకవర్గ స్వేప్ నోడల్ అధికారి ఎ.సతీష్, డిపిఎం, డిఆర్ డిఏ, ములుగు ఎన్నికల కార్యాలయ సూపరిండెంట్ ఎమీ. సలీం మరియు ఎన్నికల సెల్ సిబ్బంది. పాల్గొన్నారు.

# ఉపాధి పనుల క్యాలెండర్ ను రూపొందించుటకు దిశా నిర్దేశం

## సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం డిఆర్డిఓ కౌసల్యాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రజాపాలన విజయోత్సవ%శీ% 2024 సందర్భంగా నవంబర్ 26న ఇందిరా మహిళా శక్తి - ఉపాధి భరోసా పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని జిల్లా అభివృద్ధిలో 2025 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి ఉపాధి పనుల క్యాలెండర్ ను రూపొందించుటకు దిశా నిర్దేశం చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల ఎక్కడైతే అవసరం ఉందో అక్కడ ఆ పనులను ఆయా స్కీం ల ద్వారా చేయించాలని, పంచాయతీరాజ్ నిధుల నుంచి చేయించిన పనులను అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని అన్నారు. అలాగే ఎక్కడైనా నిధులు దుర్వినియోగం కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మండలాలను, గ్రామాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ గ్రామానికి ఏది అవసరం ఉంటుందో ముందస్తు ప్రణాళికలుతో నివేదికలు తయారుచేసి ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు చేపట్టాలని సంబంధిత ఎంపీడీవోలు ఏపీవోలకు సూచించనైనది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామం ఒక గంగాదేవిపల్లిగా రూపు దిద్దుకునేలా ప్రణాళికల రూపొందించి పనులు చేసినట్లయితేహొహైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందిన ప్రాంతంగా గుర్తించబడుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలను ఎంపీఓ లను ఉద్దేశించి మాట్లాడారు. నవంబర్ 26న పంచాయితీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఇందిరా మహిళ శక్తి, ఉపాధి భరోసా కింద చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మండలాలలోని ప్రతి గ్రామంని సందర్శించి ఏ స్కీముల కింద ఏ పనులు చేపట్టొచ్చు అనేది దానిపైన దిశ నిర్దేశం చేయడమైనది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్య దేవి, జడ్పీ సీఈఓ రాం రెడ్డి, డిపిఓ కల్పన, జిల్లా ప్రణాళిక అధికారి గోవిందా రాజన్ , సంబంధిత మండలాల ఎంపిడివో లు, ఏపీవోలు ఈసీలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జవ్వాజి శంకర్ అధ్యర్యంలో మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**- ఈ నెల 27, 28 తేదీలలో మహా పాదయాత్రకు పిలుపు**



జగిత్యాల, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): జగిత్యాల పట్టణంలో ఎంపీడీఓ ఆఫీస్ దగ్గర ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమార స్వామి కంకనా బద్దులైనారు. కరీంనగర్ నుండి వేములవాడ రాజన్న సన్నిధికీ ఈ నెల 27.28 తేదీలలో మహా పాదయాత్రకు పిలుపునిచ్చారు. అట్టి పిలుపును అందుకొని జగిత్యాల జిల్లా పోస్టర్ ను ఆవిష్కర్ణన చేయడం జరిగింది. జగిత్యాల జిల్లా అధ్యక్షులు జవ్వాజి శంకర్ మాట్లాడుతూ మేనిపేస్తోలో పెట్టిన ఉద్యమ కారులకు న్యాయం చేయాలని ఈ మహా పాదయాత్రకు జగిత్యాల జిల్లా నుండి 200 వందల ఉద్యమ కారులు చీమ శ్రీనివాస్ అడుగులో అడుగుయి సాధించుకుంటాం కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఉద్యమకారులను గుర్తించి వారికి అండగా ఉంటామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పటికీ సంవత్సరం అవుచున్న ఉద్యమకారులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడ అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాగుల రాజు తన్నీరు సత్యం రావ్ మరియు జానగం రాజిరెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి నచుపల్లి రెడ్డి నియోజకవర్గం కన్వీనర్ కొండ్రా ప్రేమ్ కుమార్ కోశాధికారి అరుముల్లా ఉమేందర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ భారతపు లింగారెడ్డి ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో వసతిపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**- మండల ప్రత్యేక అధికారులు నిత్యం తనిఖీ చేసి నివేదిక సమర్పించాలి**

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, అన్ని వసతి గృహాల ఇన్చార్జిలతో వసతి గృహాల నిర్వహణపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీర బ్రహ్మాచారితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలను ప్రతినిత్యం సందర్శిస్తూ జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న (126) సంక్షేమ గృహాలు లో క్రమం తప్పకుండా జరిగే తనిఖీలు నిర్వహించాలని, చలికాలం దృశ్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్య, వైద్యం, సానిటేషన్, మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలని సూచించారు. హాస్టల్లో రాత్రి వేళల్లో విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చూడాలని, పాములు, విష పురుగులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులలో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వంటశాలలో సిబ్బంది పరిశుభ్రంగా ఉండే విధంగా సంబంధిత వార్డెన్లు చూసుకోవాలన్నారు. స్థానాల గదులు, డైనింగ్ హాల్, స్టడీరూమ్స్, మరుగుదొడ్లు, పరిశుభ్రత పాటించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. మండలాల ప్రత్యేక అధికారులు వసతి గృహాల తనిఖీ ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డివోలు గణేష్, కృష్ణవేణి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం,డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, రౌండ్ వాటర్ డిడి వేముల సురేష్, డిహెచ్ఓ మరియన్న, డి ఏ ఓ విజయనిర్మల, డిటిడబ్ల్యుఓ సైదా, మండలాల ప్రత్యేక అధికారులందరూ పాల్గొన్నారు.

# ప్రైవేట్ అధ్యాపకుల ఓటర్ల నమోదు తిరస్కరన పై సీఈఓకు ఫిర్యాదు

**నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి**



ములుగు, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): క్షేత్ర స్థాయిలో ప్రైవేట్ ఉద్యోగ అధ్యాపకుల ఓటర్ల నమోదు చేసుకున్నవారి దరఖాస్తులను అకా రణంగా ఎక్కువగా తిరస్కరించడం పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారి సుదర్శన్ రెడ్డికి శుక్రవారం వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంపై కూడా ప్రధాన ఎన్నికల అధికారిని సంప్రదించి ఎమ్మెల్సీ ప్రచార విధి విధానాలు కోరగా ఉపాధ్యాయులు ఎవరూ అనధికారికంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని ఉపాధ్యాయేతరులు పాఠశాల విరామసమయాల్లో ప్రచారం చేసుకోవాలని సూచించారు. అట్లాగే క్షేత్ర స్థాయిలో ప్రైవేట్ ఉద్యోగ అధ్యాపకుల ఓటర్ల నమోదు చేసుకున్నవారి దరఖాస్తులను కూడా పరిశీలించే విధంగా తగిన ఆదేశాలు జారీచేస్తా మనీ ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారని డాక్టర్ వెంకటస్వామి తెలిపారు.

# మై భారత్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు



జనగామ జిల్లా, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా శుక్రవారం నెహ్రూ యువ కేంద్ర వరంగల్, జనగామ తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ జూనియర్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై కళాశాల సెమినార్ హాల్లో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఆరోగ్యశాఖ డిఎం అండ్ హెచ్ ఓ మల్లికార్జునరావులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య కార్యాలయం నుండి డిఎం అండ్ హెచ్ ఓ మల్లికార్జునరావు, సైకియాట్రిస్ట్ సిద్ధార్థ రెడ్డి, నికిత ఫిజికాలజిస్ట్ వక్తలు మాట్లాడుతూ యువత కి మాదక ద్రవ్యాలకి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. పిపిటి ప్రెజెంటేషన్ తో యువతకి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువతతో పాటు విద్యార్థుల జీవితాలలో ఏ లాంటి అనర్థాలు జరుగుతాయో వివరించారు. ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ కు, హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువతను కోరారు. అనంతరం పాల్గొన్న యువతతో అధికారులు ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర అధికారి బానోతూ దేవీలాల్ , మాజీ వాలంటీర్ రాజేందర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అన్వేష్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారులను, తహసీల్దార్లను, ఎంపిడిఓలను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించే అంశంపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాలకు సరఫరా అవుతున్న బియ్యం, సరుకుల నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. చలికాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వేడి నీటి సదుపాయం కల్పించాలన్నారు. వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్.ఓ ప్లాంట్లు పనితీరును పరిశీలించాలని సురక్షిత మంచినీరు అందించాలని సూచించారు. పప్పులు, ఇతర దినుసులు మరియు ఇతర సరఫరా సామగ్రి నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. వారానికి కనీసం మూడు సార్లు వసతి గృహాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ఆహార నాణ్యతను పరిశీలించే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాలు,మధ్యాహ్న భోజన సౌకర్యాలు కూడా తనిఖీ చేయాలని అన్నారు. ఏదేని నాణ్యతలో లోపించి విద్యార్థులు ఇబ్బందులు పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిం చారు. అన్ని వసతి గృహాలును మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు తనిఖీలు నిర్వహించి సోమవారం నాటికి సమగ్ర నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈడీఎం నివేదికలు సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల వల్ల మెరుగైన భద్రత

**- భద్రత పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి**

**- సిఐ శివకుమార్,ఎస్ఐ నరేందర్**

ఆత్మకూర్, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): సీసీ కెమెరాల వల్ల మెరుగైన భద్రత ఉంటుందని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మేడేపల్లి గ్రామంలో ఆత్మకూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల ప్రజల భద్రత మెరుగుపడుతుందని దొంగతనాలను అరికట్టడానికి గుర్తులేని వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశించిన ఆచూకీ కనుక్కోవడానికి వాహనాల ప్రమాదాలలో ప్రమాదానికి కారణమైన వాహనాన్ని కనిపెట్టుటకు సీసీ కెమెరాలు తోడ్పడుతాయని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాల వల్ల ప్రజల రక్షణ,వ్యక్తిగత ఆస్తుల రక్షణ,ప్రభుత్వ రాష్ట్ర రక్షణకు ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో 10 సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు ముందుకు రావడం పట్ల ఆత్మకూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు పోలీస్ శాఖ సిబ్బంది బాలరాజు, సత్యనారాయణ,ఇమామ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చేయాలి



## ప్రవేట్ ఆసుపత్రి ఆగడాలను అరికట్టాలి

నేరేడుచర్ల, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ఉత్తమ్ పద్మావతి నగర్ లో పిఓ డబ్ల్యు మరియు పి వై ఎల్ ఆధ్వర్యంలోపోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. పి వై ఎల్ జిల్లా నాయకుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలని నియోజకవర్గాల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను వెంటనే సిబ్బందిని పెంచుతూ ప్రైవేటు ఆసుపత్రిలో వివిధ రకాల దోపిడీలను అరికట్టాలంటూ పి వై ఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్ మరియు పిఓడబ్ల్యు డివిజన్ కన్వీనర్ చంధన బోయిన లక్ష్మి మాట్లాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉబ్బపల్లి సైదులు షేక్ రజాక్, మాతాంగి విజయ్, పిడిఎస్యు సభ్యులు రెడ్డిపల్లి విజయకుమార్, పి ఓ డబ్ల్యు ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, ప్రధాన కార్యదర్శి పావని శ్యామల, పి ఓ డబ్ల్యు మండల అధ్యక్షులు పాఠశాల మరియమ్మ, సత్తెమ్మ ఫాతిమా కిష్టమ్మ దుర్గమ్మ సుజాత కమలమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన



అమరచింత, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండలం పామిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు అమరచింత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరచింత ఎస్సై సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు చాలా పెరిగాయని ఎవరైనా మీకు అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి బ్యాంకు వివరాలు అడిగితే ఏటీఎం పిన్ నెంబర్ ఎవరికి చెప్పవదని అనవసరమైన లింకులను ఓపెన్ చేయవద్దని ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడితే స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యా బృందం,పోలీస్ శాఖ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి కీర్తి కిరీటంలో మరో కలికితురాయి



## – ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ రెసిడెన్షియల్ హబ్ కు గ్రీన్ సిగ్నల్

వనపర్తి నియోజకవర్గ, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, విద్యాపర్తిగా పేరుగాంచిన వనపర్తి కీర్తి కిరీటల్లో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు ఆలోచిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి కృషికి ఫలితం దక్కింది. కాంగ్రెస్ హయాంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ రెసిడెన్షియల్ హబ్ కు వనపర్తి నిలయంగా మారనుంది. వనపర్తి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదముద్ర వేస్తూ శుక్రవారం జీవో జారీ చేసింది. ఈ హబ్ నిర్మాణంతో వనపర్తి నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ స్థాయి ఎడ్యుకేషన్ అందించ వచ్చునని అద్భుతమైన అవకాశాలు ఉ ండి ఉన్నత విద్యను అభ్యసించలేని విద్యార్థులందరికీ ఈ ఎడ్యుకేషనల్ హబ్ ద్వారా బంగారు భవిష్యత్తును ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో వనపర్తిలో ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ఎంఎల్ఏ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే కఠిన చర్యలు

## పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్)::జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఈరోజు కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూలీ లైన్ లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 16 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అదే విధంగా 11 వాహనాలకు 2400/- రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఇద్దరు బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి సుమారుగా 14,000/- ల రూపాయల మద్యం బాటిలను సీజ్ చేయడం జరిగింది. అనంతరం కూలీ లైన్ కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక మరియు సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే







వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరు వాడ రైతన్న 500 బోనస్ ఉత్సవాలు

- రైతుల ఖాతాలో బోనస్ పైసల్
- రైతుల ముఖంలో సంతోషం
- సీఎం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రైతన్నలు

దేవరకద్ర, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్యారంటీలలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం ధాన్యం కొనుగోలు చేసి ధాన్యం సేకరించిన వారంలోపే రైతుల ఖాతాలలో క్వింటాలకు రూ.500 బోనస్ నగదు విడుదల చేసి రైతన్నల ముఖంలో వెలుగులు నింపినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి కి మండల నాయకులతో కలిసి మదనాపురం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలు బోనస్ ఇవ్వడం లేదని రైతులను రెచ్చగొట్టి ప్రభుత్వంపై ఆరోపణలు చేసిన వారి మాటలను ముయిచారని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో చెప్పిన పథకాలన్నీ ప్రజలకు అందిస్తుందని అన్నారు. గ్యారంటీలలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి 500 బోనస్ రైతుల ఖాతాలో వేశారని ఊరువాడ రైతన్నలు సంతోషంతో పండుగ లాగా ఉత్సవాలు జరుపుకుంటున్నారని తెలిపారు. 500 బోనస్ డబ్బులు వేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి రైతన్నలు మరియు మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీపీ మహదేవన్ గౌడ్, డైరక్టర్ విజయ్, శ్రీధర్ రెడ్డి సాయిబాబా, రాములు,శ్రవణ్, కుర్మన్న, కృష్ణయ్య, శేషన్న, బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 50 శాతం తగ్గకుండా రిజర్వేషన్లు అమలు చేయాలి

## – బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్

దేవరకద్ర, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): ఎన్నో ఏళ్లుగా ఎదుచూస్తున్న సమగ్ర కుల గణన చేయటానికి ప్రభుత్వం ముందుకు రావడాన్ని బీసీ సమాజం మొత్తం అభినందిస్తు అదేవిధంగా 50శాతం శాతం తగ్గకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ బీసీ కమీషన్ అదర్వంలో నిర్వహించిన బహిరంగ చర్చలో మాట్లాడుతూ చాలా బీసీ కులాలు,యంబిసి కులాలు,ఉత్పత్తి కులాలు ఈరోజు వరకు విద్యపరంగా రాజకీయపరంగా చాలా వెనుకబడి ఉన్నారని, రాజకీయ ప్రాధాన్యత లేని కులాలు చాలా ఉన్నాయని ప్రస్తుతం జరుగుతున్న కుల గణన ఆధారంగా వారికి చట్టసభలో కాలు మోపేందుకు అవకాశాలు కల్పించాలని కమిషన్ ద్వారా ప్రభుత్వాన్ని శ్రీనివాస్ సాగర్ కోరారు.కుల వృత్తిపై ఆధారపడి చాలా కులాలు ఉ న్నాయని, ప్రభుత్వం బీసీకార్పొరేషన్ లకు ప్రత్యేక బడ్జెట్లను కేటాయించి ఆర్థికంగా ముందుకు పోయే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని



కోరారు. ఈ డబ్ల్యూఎస్ పేరుతో ప్రభుత్వం అమలు చేస్తున్న విధానంలో ఈరోజు చాలామంది బీసీలు నిరుద్యోగులుగా మారడం జరిగిందన్నారు. బీసీల రిజర్వేషన్లను అగ్రవర్ణాల వాళ్ళు తీసుకెళ్తున్నారని అగ్రవర్ణాల వాళ్ళ లెక్క తేల్చి వాళ్లకు రిజర్వేషన్లు కల్పించి మిగిలిన శాతాన్ని బీసీలలో కలిపి విద్యా రాజకీయపరంగా, ఉద్యోగ పరంగా ముందుకు పోయే విధంగా కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని శ్రీనివాస్ సాగర్ కోరారు.

# కలెక్టర్ ను కలిసిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు

## – అక్రిడేషన్ కమిటీలో అసోసియేషన్ సభ్యులకు అవకాశం కల్పించాలి

ములుగు, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కలిసి వినతి పత్రం అందించిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు ఈ సందర్భంగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోత్,వెంకన్న మాట్లాడుతూ జిల్లా అక్రిడేషన్ కమిటీలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం డిసెంబర్ నెలలో గిరిజన జర్నలిస్టులకు నిర్వహించబోతున్న శిక్షణ తరగతులలో వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అవకాశం కల్పించాలని కలెక్టర్ ను ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు భూక్యా సునీల్, కార్యదర్శి



ముకులోత్ శరత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నేనావత్ సుధాకర్, ఉపాధ్యక్షుడు పోరికసునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో పనులు పూర్తి కావాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

23 కోట్ల తో జనగాం జిల్లా కి జనగామ జిల్లా, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ మంజూరు అయిన విషయం విదితమే. ధర్మకంచలోని %౦ఎ% బాలికల వసతి గృహ సముదాయంలోని పై అంతుస్తును నర్సింగ్ కాలేజ్ కి కేటాయించిన నేపథ్యంలో దానికి సంబందించి జరుగుతున్న మరమ్మతుల పనులను శు క్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరమ్మత్తుల



పనులు అన్ని పక్కాగా జరగాలన్నారు. వారం రోజుల్లో పనులన్నీ పూర్తి కావాలన్నారు. తరగతి గదుల్లో ఉండాలిసిన చైర్స్, ఫర్నిచర్, ఫాన్స్ తదితర అన్ని సదుపాయాలు బాగుండాలని వాష్ రూమ్స్,కిచెన్ రూమ్ లలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలన్నారు. అలాగే గదులన్నింటికి పెయింటింగ్ కూడా వేపించామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధా, మున్సిపాలిటీ డి ఈ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన ప్రచార రథాలు ప్రారంభం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం విజయవంతంగా ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు రెండు ప్రచార రథాలను అందుబాటులోకి తెచ్చారు. శుక్రవారం వాటిని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సుజాతనగర్ మండల పరిధిలో తహసిల్దార్ శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక మండలి కళాజాత బృందాలు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఆట పాటలతో ప్రదర్శనలు ఇస్తూ ప్రజలకు వివరిస్తున్నారు.

# గుంటి కృష్ణ కుమార్ కు జర్నలిజంలో డాకరేట్



నేరేడుచర్ల, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో "పబ్లిక్ పెర్సెప్షన్స్ ఆన్ పోలీసింగ్ అండ్ లా ఆర్డర్ యాన్ ఎక్సప్లోరేటరీ స్టడీ ఆన్ రోల్ ఆఫ్ మీడియా ఇన్ హైదరాబాద్ అనే అంశం పై ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ పర్యవేక్షణలో పరిశోధన చేసిన కృష్ణ కుమార్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లా కల్లూరు గ్రామానికి చెందిన రాఘవయ్య, సరోజనమ్మ దంపతులకు జన్మించిన కృష్ణ కుమార్ గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జర్నలిజం విభాగానికి సేవలందించి ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాలలో జర్నలిజం విభాగంలో సీనియర్ ఆధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ, సస్టైనబుల్ డెవలప్మెంట్, మీడియా ఎఫెక్ట్స్ ఆన్ పబ్లిక్ పర్సెప్షన్స్ ఆఫ్ పోలీసింగ్ అండ్ లా, ఆర్డర్, అడ్వటైజింగ్ పాలసీస్ అనే అంశాలపై జాతీయ అంతర్జాతీయ పరిశోధనా పత్రాలను సమర్పించారు. గుంటి కృష్ణ కుమార్ కు ఓయూ డాక్టరేట్ డిగ్రీ లభించడం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు, జర్నలిస్టులు, మిత్రులు, కళాశాల యాజమాన్యం, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మరిపెడ మండలం ధర్మారంతండా, పురుషోత్తమాయగూడెం, అబ్బాయిపాలెంలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. రోజువారి ధాన్యం కొనుగోలు, రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ సూచనల ప్రకారం కేంద్రాలను నిర్వహించాలని, అన్ని వసతులు సౌకర్యాలు కల్పించాలని, మరిపెడ ఎంపీడీవో కార్యాలయం, మోడల్ స్కూల్, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్, చిన్న గూడూరు మండల కేంద్రంలోని సెంట్ ఆగస్టిన్ స్కూల్ లలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రికార్డుల డాటా ఎంట్రీని పరిశీలించారు. ఇప్పటికే శిక్షణ పొందిన డాటా ఎంట్రీ ఆపరేటర్స్ ద్వారా ఎంట్రీ జరుగుతుందని, క్షేత్రస్థాయిలో స్వీకరించిన వివరాల నమోదును ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో పురుషోత్తం, మరిపెడ తహసిల్దార్ సైదులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రాధాన్యత..

**- పట్టభద్రుల ప్రతినిధిగా మండలిలో సమస్యలు పరిష్కరిస్తా...**

**- ఆర్మూరు పట్టణంలో ఎమ్మెల్సీ అభ్యర్థి విస్తృత ప్రచారం**




ఆర్మూర్ :రానున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రధాన్యతను ఇస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేసారు..ఆర్మూర్ పట్టణంలో పలువురు పట్టభద్రులను, న్యాయవాదులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు పలుకలాని కోరారు..ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చాలాచోట్ల కోర్టు లకు పక్క భవనాలు లేక, అద్దె భవనాల్లో కొనసాగుతు న్నాయని.. తాను ఎమ్మెల్సీగా గెలిచిన తరువాత అన్ని కోర్టులకు పక్క భవనాలను నియమిస్తామని అన్నారు...న్యాయవాద వృత్తి లోకి కొత్తగా వస్తున్న యువ న్యాయవాదులకు 5వేల గౌరవ వేతనంతో పాటు .. న్యాయ వాదుల ప్రధాన డిమాండ్ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుతో పాటు.. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇప్పించెందుకు కృషి చేస్తానని అన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా 317 జీవో ద్వారా ఎంతోమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వారి స్థానికతను దృష్టిలో ఉంచుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యేవిధంగా కృషిచేసి వారికి బాసటగా నిలుస్తానని వెల్లడించారు.. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ బేసిక్, అవుట్ సోర్సింగ్, గెస్ట్ లెక్షరర్లకు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 010 పద్దు ధ్వారా వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన జాబు క్యాలెండర్ అమలు అయ్యేవిధంగా కృషి చేస్తానని... ప్రభుత్వంలోని వివిధ రంగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు, మినిమమ్ బేసిక్ శాలరీ అందించేందుకు కృషిచేస్తానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యానికి గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదలకు సహకరిస్తానని అన్నారు ఓటు నమోదు చేసుకొని పట్టభద్రు లకు కోసం నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వరకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని.. ప్రతి పట్టభద్రుడు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే పట్టభద్రుల ప్రతినిధిగా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు...

# మృతుల కుటుంబాలను పరామర్శించి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు

ఏటూరునాగారం, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ఏటూరునాగారం మండలోని దొడ్ల కొత్తూరు గ్రామ నికి చెందిన అమిరిశేటి చెంద్రమ్మ, ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి యొక్క కుమారుడు అమెరిశేటి రాజు కుమార్ కు మరియు కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పి, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి, ములుగు జిల్లా సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ పొరిక గోవింద నాయక్, బిఆర్ఎస్ పార్టీ ఏటూరునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నరసయ్య, వావిలాల రాంబాబు,



కన్నెబోయిన రాజు, కాళ్ల రామకృష్ణ,తులసి రామ్, శంకర్, మందపల్లి సాగర్, కమలేష్, స్వామి, రాజు, నగేష్, కుమార్, రాజు, దుర్గరావు, తదితరులు పాల్గొన్నారు..

# కోర్టుల తీర్పులపై అసద్ కౌంటర్

హైదరాబాద్: ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్నటికి మొన్న తిరుమల వ్యవహారం పై తీవ్రంగా వ్యవహరించిన అసదుద్దీన్ తాజాగా ఉత్తరప్రదేశ్ సంభాల్‌లోని చందౌసికి చెందిన షాహీ జామా మసీదు కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. బాబ్రీ మసీదు తీర్పు భారతదేశంలోని ముస్లిం ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకునేందుకు కొందరిని ప్రోత్సహిస్తుందని చెప్పుకొచ్చారు. విషయమై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేస్తూ.. 'మసీదును నిర్మించడానికి ఆలయాన్ని కూల్చివేశారంటూ పిటిషన్ వేసిన మూడు గంట్లోనే ప్రాథమిక సర్వేకు సివిల్ జడ్జి ఆదేశించారు. పిటిషన్ వేసిన లాయర్ యూపీ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్‌గా ఉన్నారు. పిటిషన్ వేసిన రోజు సర్వే నిర్వహించారు. బాబ్రీ విషయంలో కూడా ఇలాగే వ్యవహరించారు. అవతలి వారి వాదన కూడా వినకుండానే కోర్టు ఆదేశాలిచ్చిన గంటలోపే బాబ్రీ తాళాలు తెరిచారంటూ' అసదుద్దీన్ రాసుకొచ్చారు.ఇంతటి వేగాన్ని సాధారణ కేసుల్లో ఎందుకు చూపించరంటూ అసదుద్దీ ప్రశ్నించారు. కోర్టులు ఇలా ఆదేశాలను ఇస్తూ పోతుంటే ప్రార్థనా స్థలాల చట్టం కేవలం చిత్తు కాగితంతో సమానమవుతుంది. ఇలాంటి వ్యాజ్యాలను వెంటనే కోర్టులకు చేరకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకొచ్చారని అసదుద్దీన్ గుర్తు చేశారు. వందల ఏళ్ల నుంచి ప్రార్థనల కోసం ఉపయోగిస్తున్న మసీదులపై.. మతపరమైన ప్రేరేతి వ్యాజ్యాలు వేస్తున్నారన్నారు. న్యాయస్థానాలు వీటిని మొదట్లోనే తుంచి వేయాలని అసదుద్దీన్ డిమాండ్ చేశారు. ఉంటే.. షాహీ జామా మసీదును సర్వే చేయాలని కోర్టు ఆదేశించింది. 1526లో అక్కడ ఉన్న ఆలయాన్ని కూల్చివేసి మసీదు నిర్మించారని మహంత్ దాఖలు చేసిన పిటిషన్ నేపథ్యంలో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. మసీదును నిర్మిం చేందుకు ఆలయాన్ని కూల్చివేశారా లేదా అని తెలుసుకోవ డానికి మసీదు స్థలంలో ప్రాథమిక సర్వే నిర్వహించాలని కమిషనర్‌గా నియమించిన రమేష్ చంద్ రాఘవ్‌ను సివిల్ జడ్జి ఆదిత్య సింగ్ ఆదేశించారు. 29వ తేదీలోగా సర్వే నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

# తక్కువ వనరులతో ఎక్కువ ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయండి

**- భారతీయ వ్యవసాయానికి సమాంతరంగా ఏ విజయగాధలు లేదు**

**- భారతదేశం యొక్క ప్రపంచ ఆధిపత్యం వ్యవసాయ వస్తువుల అంతటా విస్తరించింది**

**- ఆహార వృధాలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది.**

**- కావేరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, డాక్టర్ వి ప్రవీణ్ రావు**

**- బయోలాజికల్స్ తదుపరి వ్యవసాయ సాంకేతిక విప్లవం: డాక్టర్ రోజర్ త్రిపాఠి**

హైదరాబాద్: బయో అగ్రి ఇన్‌పుట్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (ఃఎఖం) బయో అగ్రి 2024 యొక్క 4వ ఎడిషన్, సుస్థిర జీవ వ్యవసాయానికి అంకితమైన ప్రీమియర్ కాన్ఫరెన్స్ మరియు ఎక్స్‌పో రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశానికి ఇతివృత్తం "జీవ వ్యవసాయం: ప్రకృతి విజ్ఞతను ఉపయోగించడం".భారతదేశం, జూం మరియు ఇతర దేశాలలోని అగ్రి-ఇన్‌పుట్ పరిశ్రమ నుండి 250 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. రెండు రోజుల్లో 35 స్పీకర్ సెషన్లు మరియు ప్యానెల్ చర్చలు ఉన్నాయని ఃఎఖం ప్రెసిడెంట్ డాక్టర్ ఐఖీఐ రెడ్డి తన ప్రారంభ వ్యాఖ్యలలో తెలిపారు.'వాతావరణ మార్పుల యుగంలో వ్యవసాయ పరివర్తనకు నేల మరియు నీటి నిర్వహణ పరిష్కారాలు' అనే అంశంపై మొదటి ప్రధాన ఉపన్యాసం చేస్తూ, కావేరీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి ప్రవీణ్ రావు, తక్కువ వనరులతో ఎక్కువ ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాలని పరిశ్రమను కోరారు. 1960 నుండి 2023 వరకు, భారతీయ వ్యవసాయానికి సమాంతరంగా ఏ విజయగాధలు లేవు. భారతదేశం యొక్క ప్రపంచ ఆధిపత్యం అన్ని వ్యవసాయ వస్తువులపై విస్తరించింది. వ్యవసాయ-ఎగుమతులు 53.15 బిలియన్ జూ డాలర్లుగా ఉన్నాయి. భారతదేశం 550 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. అయితే, ఈ విజయానికి తగిన మూల్యాన్ని కూడా చెల్లిస్తున్నాము . అందుకు చాలా సవాళ్లు ఉన్నాయి. 2010 నుండి 2050 వరకు ఆహార డిమాండ్ 71% పెరిగింది. ఆహార పోషకాహార భద్రత మరియు సుస్థిరత నేడు ఎందుకు ముఖ్యమైనవని ఆయన అడిగారు.భారతదేశం 274 రోజులలో 255 రోజులలో (జనవరి 1 నుండి సెప్టెంబర్ 30, 2024 వరకు) లేదా సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో 93% రోజులలో అతి విపరీత వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంది. విపరీత వాతావరణ సంఘటనలు 3,238 మందిని చంపాయి మరియు 3.2 మిలియన్ హెక్టార్ల పంట విస్తీర్ణాన్ని ప్రభావితం చేశాయి మరియు 9457 జంతువులు చనిపోయాయి. భారతదేశంలోని దాదాపు 80% మంది చిన్నకారు రైతులు కనీసం ఒక వాతావరణ ప్రమాదం వల్ల ప్రభావితమయ్యే అవకాశం ఉంది. 2030 నాటికి ప్రపంచ మంచినీటి డిమాండ్ 40% సరఫరాను అధిగమిస్తుంది. నీటి డిమాండ్ 1195 బిలియన్ క్యూబిక్ మీటర్లు ఉంటుంది అని డా. ప్రవీణ్ రావు తెలిపారువాతావరణ మార్పు పంట దిగుబడిపై ప్రభావం చూపుతోంది. చాలా ఆహారం వృధా అవుతుంది. భారతీయ ఇళ్లలో ప్రతి వ్యక్తి సంవత్సరానికి 50 కిలోల ఆహారం వృధా అవుతుంది. దాదాపు 6.7 కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతోంది, దీని విలువ దాదాపు రూ. 92,000 కోట్లు. ఆహారాన్ని వృధా చేసే విషయంలో అమెరికా, చైనాల తర్వాత ప్రపంచంలో మూడో స్థానంలో ఉన్నాం. ప్రపంచ స్థాయిలో, ప్రతి సంవత్సరం ఒక బిలియన్ టన్నుల ఆహారం వృధా అవుతుంది. ప్రపంచంలోని 24% కేలరీలు ఆహారం కోల్పోవడం వల్ల తినకుండా పోతున్నామని ఆయన చెప్పారు. మరో ముఖ్య వక్త డాక్టర్ రోజర్ త్రిపాఠి, గ్లోబల్ బయోఆగ్ ఇన్నోవేషన్స్ వ్యవస్థాపకుడు ఊ అఖా, జూ, ఆగ్రో బయోలాజికల్ దృష్టిని ఆకర్షిస్తోంది అని తెలిపారు . బయోలాజికల్స్ తదుపరి వ్యవసాయ సాంకేతిక విప్లవం. బయోలాజికల్ వ్యవసాయ ఉత్పత్తులు భవిష్యత్తులో ఏ240 బిలియన్ల పంట రక్షణ మరియు ఎరువుల మార్కెట్‌లో రసాయన పురుగుమందులు మరియు ఎరువుల స్థానం ను ఆక్రమిస్తాయని తెలిపారు

# విద్య, వైద్య, రైతు ఆర్థిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- కేంద్ర మంత్రి బంబానియా**



జయశంకర్ భూపాలపల్లి: జిల్లాలోని రేగొండ మండలం, గడిపల్లి గ్రామంలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి నిముబెన్ జయంతిబాయ్ బంబానియా పర్యటించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యా, ఆరోగ్య, రైతుల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి 8వ తరగతి విద్యార్థులచే బయాలజీ పాఠాన్ని చదివిపించి, మంచిగా చదివారని అభినందించారు. పాఠశాలకు విచ్చేసిన మంత్రికి విద్యార్థులు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. విద్యార్థులతో అనుబంధం పెంచుతూ వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు. అంగన్ వాడి కేంద్రంలో మంత్రి గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా మాతా శిశు ఆరోగ్యానికి, పిల్లల విద్యకు ప్రాధాన్యతనిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం యాస్పిరేషన్ 500 యాస్పిరేషన్ బ్లాకులను ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింత మందికి చేరువవ్వాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.
అనంతరం ప్రాథమిక వైద్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్ పరిశీలించి ప్రతి రోజు ఎంత మంది వైద్య సేవలకు వస్తుంటారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించి మాతా శిశు మరణాలు లేకుండా మొదటి దశ నుండే గర్భిణీల నమోదు చేస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రూపిరెడ్డి పల్లి రైతులతో ముకాముఖీ నిర్వహించారు. రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగు చేయాలని సూచించారు. రైతులు భూ సార పరీక్షలు నిర్వహించి వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనల తో భూ సారాన్ని బట్టి పంటల సాగు చేయడంతో పాటు అధిక దిగుబడు లు సాదించాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో మహా ముత్తరాం, పలిమెల మండలాలను నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాకులుగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ మండలాల్లో వ్యవసాయ, విద్యా, వైద్య, డిఆర్డీఏ, ఉద్యాన, సంక్షేమ శాఖలకు పారామీటర్లు నిర్దేశించామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి అదనపు కార్యదర్శి ఖుష్బూ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, జిల్లా వైద్యాదికారి డా మధుసూదన్, సంక్షేమ అధికారి చిన్నయ్య, డీఈఓ రాజేందర్, సీపీఓ బాబూరావు, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లకు సవాలక్ష అడ్డంకులు..

నల్గొండ: రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్లకు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు ముక్తకంఠంతో ప్రకటిస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అనుకూలంగా లేదు.తెలంగాణలో అత్యధిక వరి ధాన్యం దిగుబడి వచ్చే నల్గొండ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సమస్యాత్మకంగా మారింది.అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు ఎన్ని భరోసా మాటలు చెప్పినా ప్రయోజనం కనిపించడం లేదు.ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 12.79 లక్షల ఎకరాల్లో సన్న, దొడ్డు రకం వరి ధాన్యం పండించారు. దీనిద్వారా 29.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ప్రభుత్వమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి మార్కెటింగ్, ఐకేపీ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ల ఆధ్వర్యంలో 870 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇవే కాకుండా మిల్లర్లు కూడా రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేశారు. అయితే, పంటల దిగుబడులు రావడం మొదలైన రోజు నుంచీ ప్రభుత్వానికి, రైస్ మిల్లర్ల మధ్య పేచీ నడిచింది. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం మిల్లర్లకు ఇస్తుంది. మిల్లర్లు ఆ ధాన్యాన్ని బియ్యం పట్టి తిరిగి ప్రభుత్వానికి ఇవ్వాలి. ఈ బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా రేషన్ దుకాణాల ద్వారా అర్హులకు విక్రయిస్తారు.కస్టమ్ మిల్లింగ్ కోసం ప్రభుత్వం ధాన్యం ఇవ్వాలంటే మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీలు ఇవ్వాలని ప్రభుత్వం నిబంధనలు విధించడంతో మిల్లర్లు ససేమిరా అన్నారు. ఫలితంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోయాయి. అక్టోబరు 29వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు జీవో 27 ప్రకారం ధాన్యం కొనుగోళ్ల పాలసీని ప్రకటించింది. ఈ పాలసీని మిల్లర్లు వ్యతిరేకించడంతో కొనుగోళ్లు పెండింగ్ లో పడ్డాయి. ఈ లోగా రైతుల నుంచి మిల్లర్లు సన్న రకం ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయడం మొదలు పెట్టారు. ధాన్యం తేమ శాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేస్తుండ డంతో మిల్లర్లు చెప్పిన ధరలకే విక్రయించుకోక రైతులకు తప్పడం లేదు. ఫలితంగా వీరికి గిట్టుబాటు ధర లభించలేదు. చివరకు మిల్లర్లకు, ప్రభుత్వానికి మధ్య బ్యాంకు గ్యారెంటీల విషయంలో రాజీ కుదిరినా ఇంకా ధాన్యం కేంద్రాల్లో రైతులు పడిగాపులు గాస్తూనే ఉన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రధానంగా నల్గొండ జిల్లాలో వరి సాగు చేసే ఆయకట్టు ఎక్కువగా ఉంది. నాగార్జున సాగర్ ఆయకట్టు ప్రాంతం ఎక్కువగా ఉండడంతో వరి ధాన్యం దిగుబడులు కూడా ఎక్కువే. జిల్లా పరిధిలోని నల్గొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లో ఇప్పటికే కోతలు పూర్తయ్యాయి. మరో వైపు సాగర్ ఆయకట్టు ప్రాంతంలోని మిర్యాలగూడ, నాగార్జున సాగర్ నియోజకవర్గాలతో పాటు, దేవరకొండ నియోజకవర్గంలో ఇంకా కోతలు పూర్తి కాలేదు.అత్యధిక రైస్ మిల్లులు ఉన్నది కూడా ఈ ప్రాంతంలోనే. మిర్యాలగూడ, నాగార్జున సాగర్ నియోజ కవర్గాల పరిధిలోని రైతులు సన్న రకం వరి సాగు చేస్తుండగా, మిగిలిన నియోజక వర్గాల్లో దొడ్డు రకం వరి సాగవుతోంది. కాగా, జిల్లాలో 5.19 లక్షల ఎకరాల్లో వరి ధాన్యం సాగు చేయగా, 12.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేశారు. దీనికోసం 340 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ సారి జిల్లాలో 7.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, ఇప్పటి వరకు కేవలం 1.19 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఇంకా 68వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రాశులు ఉన్నాయని తాజా గణాంకాలు చెబుతున్నాయి. మిర్యాలగూడ, నాగార్జున సాగర్ నియోజకవర్గాల్లో కోతలు ఇంకా 40 శాతం పూర్తి కావాల్సి ఉంది.అంటే, ఇంకా నలభై శాతం వరి ధాన్యం దిగుబడులు రావాల్సి ఉంది. నిర్దేశించు కున్న లక్ష్యానికి, ఇప్పటి వరకు సాధించిన లక్ష్యానికి పొంతన లేకుండా ఉంది. వివిధ కారణాల వల్ల వరి పండిస్తున్న రైతులు మిలర్ల దయా దాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తోంది.

# ఢిల్లీలో క్లౌడ్ సీడింగ్ ...

న్యూఢిల్లీ: ప్రస్తుతం ఢిల్లీ గ్యాస్ ఛాంబర్ గా మారిపోయింది. ఈ రోజుల్లో దేశ రాజధానిలో గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉంది. గురువారం ఉదయం 7 గంటలకు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 500 కంటే ఎక్కువ నమోదైంది. ఈ రోజుల్లో ఢిల్లీలోని చాలా ప్రాంతాల పరిస్థితి ఇదే. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా ఢిల్లీ కాలుష్యంపై ఓ కన్నేసి ఉంచింది. మరోవైపు కృత్రిమ వర్షం కోసం ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. నగర కాలుష్యంపై గోపాల్ రాయ్ మాట్లాడుతూ ఉత్తర భారతదేశం ప్రస్తుతం పొగ పొరలతో కప్పబడి ఉందని అన్నారు. ఈ పొగమంచు నుంచి బయటపడేందుకు కృత్రిమ వర్షమే ఏకైక పరిష్కారం. ఈ సమయంలో ఢిల్లీలో పరిస్థితిని మెడికల్ ఎమర్జెన్సీగా అభివర్ణించారు. అయితే, ఈలోగా ఈ కృత్రిమ వర్షం ఎలా కురుస్తుంది, దాని కోసం ఎంత ఖర్చవుతుందనేది ఈ వార్తా కథనంలో తెలుసుకుందాం.

**కృత్రిమ వర్షం అంటే ఏమిటి?**

క్లౌడ్ సీడింగ్ అని కూడా పిలువబడే నకిలీ వర్షాన్ని మేఘాలలో కృత్రిమంగా వర్షాలు కురిపించే ఒక శాస్త్రీయ ప్రక్రియ. ఈ టెక్నిక్ సహజంగా కురిసే వర్షాన్ని పోలి ఉంటుంది. అయితే ఇందులో వర్షం వచ్చేలా మేఘాలకు కృత్రిమ మూలకాలను జోడిస్తారు. ఈ ప్రక్రియలో మేఘాలకు సైట్రియం క్లోరైడ్, సిల్వర్ అయోడైడ్ లేదా పొటాషియం అయోడైడ్ వంటి కృత్రిమ మూలకాలను జోడించడం ద్వారా మేఘాలలో తేమ పరిమాణం పెరుగుతుంది. ఈ మూలకాల ముఖ్య ఉద్దేశ్యం నీటి బిందువులను ఒకదానితో ఒకటి బంధించడం, తద్వారా అవి భారీగా మారతాయి.. తర్వాత భూమిపై పడతాయి.కృత్రిమ వర్షం కురిసే ప్రక్రియను క్లౌడ్ సీడింగ్ అంటారు. మనం శాస్త్రీయంగా అర్థం చేసుకుంటే, ఈ ప్రక్రియ మూడు ప్రధాన దశల్లో జరుగుతుంది.

× మేఘాలను సిద్ధం చేయడం: ముందుగా మేఘాలు వర్షం కురిపించేందుకు సిద్ధంగా ఉన్నాయో లేదో చూడాలి. దీని కోసం వాతావరణ శాఖ ఉపగ్రహాలు, వాతావరణ కేంద్రాల నుండి డేటాను తీసుకుంటుంది. మేఘం ఉష్ణోగ్రత, తేమ గాలి వేగాన్ని పరిశీలించి కృత్రిమ వర్షం ప్రక్రియను ప్రారంభించవచ్చా లేదా అని నిర్ణయించుకుంటారు. వర్షం: ఈ మూలకాల కారణంగా నీటి బిందువులు సేకరించి వాటి పరిమాణం పెరిగినప్పుడు, అవి బరువుగా మారి భూమిపై పడటం ప్రారంభిస్తాయి. ఈ విధంగా కృత్రిమ వర్షం ప్రక్రియ పూర్తయింది.

**కృత్రిమ వర్షం చరిత్ర ఏమిటి?**

కృత్రిమ వర్షం సాంకేతికత చాలా పాత చరిత్రను కలిగి ఉంది, దీనిని మొదటిసారిగా 1940లో అమెరికాలో విక్టర్ సడోఫ్స్కీ.. అతని సహచరులు ప్రవేశపెట్టారు. ప్రారంభ ప్రయోగాలలో ఇది హిమపాతాన్ని పెంచడానికి ఉపయోగించబడింది. తద్వారా హిమపాతం సమయంలో ఎక్కువ మంచు పడే అవకాశం ఉంది. తర్వాత వర్షం కోసం కూడా వాడడం మొదలుపెట్టారు. ఈ సాంకేతికత భారతదేశంలో కూడా, ముఖ్యంగా మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్‌లలో క్రమంగా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు ఢిల్లీలో కూడా దీనిని అనుసరించడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి. పెరుగుతున్న కాలుష్యం, నీటి సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ ప్రభుత్వం ఈ సాంకేతికతను ఉపయోగించాలని భావించింది.

**కృత్రిమ వర్షానికి ఎంత ఖర్చవుతుంది?**

కృత్రిమ వర్షం ఖరీదైన ప్రక్రియ, దీనికి ప్రత్యేక పరికరాలు, శాస్త్రీయ పద్ధతులు అవసరం. భారతదేశంలో ఈ సాంకేతికత అయ్యే ఖర్చు గురించి చెప్పాలంటే.. ఇందులో ప్రధానంగా సీడింగ్ ఏజెంట్లు, విమానాలు/డ్రోన్ల ఎగురుతున్న ఖర్చు ఉంటుంది. భారతదేశంలో కృత్రిమ వర్షం ఖర్చు ప్రక్రియ హెక్టారుకు రూ. 1 లక్ష నుండి రూ. 3 లక్షల వరకు ఖర్చు అవుతుంది, ఈ ఖర్చు వాతావరణ పరిస్థితులు, సాంకేతికత రకం, ప్రాంతం పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు, ఢిల్లీ ప్రభుత్వం కృత్రిమ వర్షం కురిపించాలని భావిస్తే, అది మొత్తం నగరంలో అమలు చేయడానికి చాలా ఖర్చు అవుతుంది.

# రియల్ మార్కెట్ కు హైడ్రా భరోసా

హైదరాబాద్: హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం స్లంప్‌నకు కారణంగా హైడ్రా విమర్శలు ఎదుర్కొంటోంది. హైడ్రా భయంతో ఇళ్లు కొనాలనుకున్న వాళ్లు కూడా ఆగిపోయారని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీనికి హైడ్రా దిద్దుబాటు చర్యలు చేపట్టింది. నిజానికి హైడ్రా చట్టవిరుద్ధమన ఒక్క బిల్డింగ్ ను కూడా కూల్చలేదు.ఇంకా చెప్పాలంటే ప్లాన్లు వంటి వాటి జోలికి కూడా వెళ్లలేదు. చెరువు స్థలాల్లో,.. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న అనుమతులు లేని భవనాలనే కూల్చారు. బడా బాబుల ఫామ్ హౌస్‌లను కూల్చివేసిన తర్వాత మాకూ ఓ హైడ్రా కావాలని జిల్లాల నుంచి పొరుగురాష్ట్రాల నుంచి ఫీడ్ బ్యాక్ వచ్చింది. కానీ ఆ తర్వాత హైడ్రాపై జరిగిన ప్రచారం వేరు. దీంతో ఇళ్ల కొనుగోలుదారులు వేచి చూడాలనే భావనకు వచ్చారు. ఆ తర్వాత హైడ్రాకు చట్టబద్ధత వచ్చింది. అయినా హైడ్రా చాలా స్లోగా ఉంది. పైగా కూల్చివేతలకు సంబంధించి రియల్ ఎస్టేట్ వర్గాల్లో నెలకొన్న భయాందోళనలపై స్పష్టతనిచ్చే ప్రయత్నాలు చేస్తోంది. అనుమతులు ఉన్న నిర్మాణాలను కూల్చివేయబోమని, చట్టబద్ధంగా చేపట్టిన వెంచర్ల విషయంలో ఆందోళన అక్కర్లేదని రియల్ ఎస్టేట్‌కు భరోసా కల్పించేలా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి ఉంటామని హైడ్రా కమిషనర్ ప్రకటించింది. చెల్లుబాటయ్యే అనుమతులున్న నిర్మాణాలను కూల్చివేయడం జరగదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని సీఎం ఆదేశాలకు హైడ్రా కట్టుబడి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీలోని వందనపురి కాలనీలో తాజాగా ఓ ఇంటిని హైడ్రా కూల్చింది. అది రోడ్డుకు అడ్డంగా ఆక్రమించి కట్టారు. పెద్ద ఎత్?తన ఫిర్యాదులు రావడంతో పరిశీలన జరిపి నిజమేనని తేల్చి కూల్చేశారు. ఆ ఇంటికి ఎలాంటి అనుమతులు లేవు. ఈ ప్రకారం చూస్తే..హైడ్రా తర్వాత చేపట్టబోయే చర్యల ద్వారానే ఎక్కువ రియల్ ఎస్టేట్ ప్రభావితం కానుందని అనుకోవచ్చు. అందుకే హైడ్రాకు చట్టబద్ధత వచ్చినా కోర్టుల నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినా బుల్ డోజర్లు మాత్రం పక్కాగా అక్రమ కట్టడం అయితే తప్ప కదలడం లేదు. ముందుగా హైడ్రా అడ్డగోలు కూల్చివేతలు చేపట్టదన్న నమ్మకాన్ని కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారు. హైడ్రా నెమ్మది కావడంతో పాటు అనుమతులు ఉంటే నిశ్చితంగా ఉండవచ్చని భరో ఇవ్వడంతో బిల్డర్లలో నమ్మకం పెరుగుతోంది. అన్ని పత్రాలు సరిగ్గా ఉంటే ఎలాంటి సమస్యలు రావని నమ్మకంతో పనులు ప్రారంభిస్తున్నారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం స్లంప్‌కు హైడ్రా కూడా ఓ కారణం. హైడ్రా మాత్రమే కారణం కాకపోవచ్చు. దేశమంతటా రియల్ ఎస్టేట్ స్లంప్‌లోనే ఉందని .. హైదరాబాద్‌లో కూడా అలాగే ఉందని ప్రత్యేకంగా హైడ్రా కారణం కాదని సీఎం రేవంత్ చెబుతున్నారు. ఇంటి కొనుగోలుకు అడ్వాన్సులు ఇచ్చిన చాలా మంది మిగిలిన పేమెంట్ చేసి రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి ఎదురు చూస్తున్నారు. కొత్తగా ఎవరూ ముందుకు రావడం లేదు. అంటే హైడ్రా భయం తగ్గుతున్నట్లే అనుకోవచ్చు.

# హీటెక్కుతున్న పాలిటిక్స్

హైదరాబాద్: తెలంగాణ రాజకీయం ఎన్నికల స్థాయిలో వేడెక్కింది. విజయోత్సవ సభలతో అధికార పార్టీ ఏడాది పాలన విజయాలపై డప్పు మోగిస్తోంది. ఏడాదిలో తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు వెనక్కి తీసుకెళ్లిందని బీఆర్ఎస్ మండిపడుతోంది. కేసీఆర్ టార్గెట్‌గా రేవంత్ విమర్శలు గుప్పిస్తుంటే గులాబీ దళం అంతే స్థాయిలో కౌంటర్ ఇస్తుంది.సీఎం రేవంత్ హనుమకొండ కేంద్రంగా కేసీఆర్ టార్గెట్‌గా ఎక్కుపెట్టిన విమర్శనాస్త్రాలు సంధించారు. వీటిపై గులాబీ దళం నుంచి అదే స్థాయిలో కౌంటర్లు వచ్చాయి. రేవంత్ గంజాయి మొక్క అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. గంజాయి మొక్కను పీకి అవతల పారేస్తామంటూ హెచ్చరించారు. తెలంగాణను అద్భుతంగా తీర్చిదిద్దిన కేసీఆర్‌ను ఇలా విమర్శిస్తారా అంటూ ఎర్రబెల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు.పాలకుర్తిలో రాక్షసుడిని ఆడబిడ్డ ఓడించిందన్న వ్యాఖ్యలకూ కౌంటర్ ఇచ్చారు ఎర్రబెల్లి. తనను రాక్షసుడు అని అంటున్నారు, అవును ప్రజలకు పనులు చేయడంలో తాను రాక్షసుడినే అన్నారు ఎర్రబెల్లి. కాంగ్రెస్ పార్టీ హనుమకొండలో వంచన సభ నిర్వహించిందన్నారు మాజీ స్పీకర్ మధుసూదన చారి. వటవృక్షంలా ఎదిగిన బీఆర్ఎస్‌ను కట్టడి చేయడం ఎవరి తరం కాదన్నారు. 11 నెలల పాలనలోనే రాష్ట్ర ప్రభుత్వం 85 వేల కోట్ల రూపాయల అప్పు చేసిందని బీఆర్ఎస్ నేత మధుసూదనా చారి ఆరోపించారు.కేసీఆర్‌పై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు చూసి వరంగల్ జిల్లా రైతులు ఆశ్చర్యపోయారని అన్నారు మరో బీఆర్ఎస్ నేత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. రైతుల కోసం ఏదైన ప్రకటన ఉంటుందని ఆశించిన రైతులకు భంగపాటే ఎదురైందన్నారు. పంటల దిగుబడిలో తెలంగాణ సాధిస్తున్న రికార్డు కేసీఆర్ ఘనతే అన్నారు రాజేశ్వర్ రెడ్డి. అంతటి అద్భుత కళా క్షేత్రాన్ని ప్రభుత్వం ప్రారంభించినా ఒక్క కవినీ సన్మానించకపోవడం బాధకరమన్నారు మాజీ మంత్రి రాజయ్య.కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్ అంటున్నారు, అసలు కేసీఆర్ వస్తే ఎదుర్కొనే దమ్ము రేవంత్‌కు ఉందా అని ప్రశ్నించారు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. రేవంత్ సీఎం అయినప్పటి నుంచి కేసీఆర్ నామస్మరణ చేస్తున్నారని గండ్ర విమర్శించారు. తెలంగాణలో కేసీఆర్ నామరూపాల్లేకుండా చేయడం ఎలా సాధ్యం అవుతుందని బీఆర్ఎస్ నేత గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రశ్నించారు.విమర్శలు, ప్రతి విమర్శలు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో తెలంగాణ రాజకీయం రోజు రోజుకు హీట్ ఎక్కుతుంది. అధికార, ప్రతిపక్షాలు ఎవరూ తగ్గడం లేదు..!

# వేడుకున్నా పట్టించుకోని జనాలు

## ఏమౌతోంది... మనిషన్న వాళ్లకి

హైదరాబాద్: ఇటీవల సోషల్ మీడియా విస్తృతి పెరిగినప్పటినుంచి రీల్స్, వీడియోలు పిచ్చి ఎంతగా పెరిగిపోయిందంటే?సాటి మనిషి ప్రాణాలు పోతున్నా పట్టించుకోకుండా ఫొటోలు వీడియోలు తీస్తూ వాటిని వ్యూస్, లైక్స్ కోసం నెట్టింట పోస్ట్ చేస్తున్నారు. తాజాగా అలాంటి ఘటనే హైదరాబాద్‌లో బుధవారం జరిగింది. రోడ్డుప్రమాదంలో తీవ్రగాయాలతో రక్తమోడుతుంటే సాయం చేయమని ప్రాధేయపడినా జనాలు పట్టించుకోకుండా ఫొటోలు, వీడియోలు తీసుకోవడంలో మునిగిపోయారు. ఇంతలో అతని ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి.పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్‌కు చెందిన వి. ఏలేందర్ కీసర రాంపల్లి చౌరస్తాలో ఉంటున్నారు. బుధవారం సాయంత్రం కీసరలో తాను నిర్మిస్తున్న ఇంటిని చూసేందుకు స్కూటీపై బయలుదేరారు. ఈ క్రమంలో వెనక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. రోడ్డుపై పడిపోయిన ఏలేందర్ తనను కాపాడాలంటూ అటుగా వెళ్తున్న వారిని చూసి కేకలు వేసి అర్థించారు. గమనించిన లారీ డ్రైవర్ వాహనాన్ని రివర్స్ చేయడంతో ఏలేందర్ కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి.

దీంతో విలవిల్లాడిపోయిన ఏలేందర్ తనను ఆసుపత్రికి తీసుకెళ్లాలని కన్నీటితో వేడుకున్నారు. ఆయన కన్నీళ్లు అక్కడున్న వారిని కదిలించలేకపోయాయి. 108కు సమాచారం అందించి అతడిని ఫొటోలు, వీడియోలు తీస్తూ గడిపేశారు. ఆ తర్వాత 108 వాహనం వచ్చి బాధితుడిని ఈసీఐఎల్ చౌరస్తాలోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే అతడు చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. లారీ డ్రైవర్ లక్ష్మణ్‌పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాటమే మార్గం..

## – ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ.



జమ్మికుంట: ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దేశంలోనే తెలంగాణను తొలి రాష్ట్రంగా నిలబెడుతామని అసెంబ్లీ లో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆ మాటను వంద రోజులు గడిచినా నిలబెట్టుకోలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. జమ్మికుంట మండలం ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం తునికి వసంత్ మాదిగ, అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. కొంత మంది మాల ఎంఎల్ఏ లు కాంగ్రెస్ పార్టీ విధానాన్ని , రేవంత్ రెడ్డి, ఇచ్చిన ప్రకటనను చేవెళ్ళ డిక్లరేషన్ ను ధిక్కరించి మాట్లాడుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయడం లేదు అని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , కేఆర్ నాగరాజులు పెడుతున్న సభల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రొత్బలం ఉందని అన్నారు. మాలల మాట విని ఎస్సీ వర్గీకరణ లేకుండానే టిచర్ ఉద్యోగాలు భర్తీ చేసి రేవంత్ రెడ్డి మాదిగ జాతికి ద్రోహం చేశాడని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకే కట్టుబడి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాదిగ ప్రజల్లో విశ్వాసం కోల్పోయాడని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# టీబి,క్షయ వ్యాధిపై శిక్షణ- అవగాహన సదస్సు..



జమ్మికుంట: కరీంనగర్ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు క్షయ నివారణ విభాగం మరియు టీబి అలర్ట్ ఇండియా -ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ వారి సహకారం తో వావిలాల, ఇల్లంధకుంట పీహెచ్సీ వైద్యాధికారుల ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో టీబి చాంపియన్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో భీమేష్ , హాజరు కావడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంపీడీవో భీమేష్, మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడి ఆ వ్యాధి నుండి మీరు విజేతలుగా మారారు కాబట్టి మిమ్ములను ఎంపిక చేసి మీకు ఈ శిక్షన యిస్తున్నారు అంటే మీరు ఇతరులకన్నా ప్రత్యేకమైన వారు. మీరు ఈ ట్రైనింగ్ లో టీబి వ్యాధి గురించి మంచి విషయాలు నేర్చుకొని సమాజంలో ఈ టీబి వ్యాధి నిర్మూలనకు గ్రామాలలో మీ వంతు సహాయం చేయాలని మీ ద్వారా సమాజంలో టీబి వ్యాధిపైన గ్రామపంచాయతి మీటింగ్స్ లో, స్కూల్స్ లో, మహిళా సంఘాల మీటింగ్స్ లో, అవగాహన కార్యక్రమాలు చేస్తూ ఈ వ్యాధి నిర్ములనకు సహకరించాలని కోరారు. టీబి వ్యాధి గురించి వ్యాధి లక్షణాల గురించి, వ్యాధి ఇతరులకు సోకకుండా వుండటానికి జాగ్రత్తల గురించి ఇల్లంధకుంట పీహెచ్సీ డాక్టర్ తులసిదాస్ వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమం కొరకు ఆరోగ్య ఉపకేంద్రం వారీగా పీహెచ్సీ సిబ్బంది సహకారంతో క్షయ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని ఎంపిక చేసి వారికి క్షయ వ్యాధి నివారణ పై శిక్షణ ఇచ్చారు, శిక్షణ అనంతరం వారిచే గ్రామాలలో టిబి వ్యాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని మరియు గ్రామంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధినుండి విముక్తులను చేయడం జరుగుతుంది అని వావిలాల పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రాజేష్, అన్నారు.ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదని వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని జమ్మికుంట టీబి సూపర్ వైజర్ దేవేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సూచించారు. ఈ కార్యక్రమం లో ఏసిఎస్ ఏం కోఆర్డినేటర్ అశోక్, మాట్లాడుతూ అందరూ టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని, మీ ద్వారా సమాజంలో వ్యాధిపైన అవగాహన కల్పించాలని దాని కొరకు మీకు ఈ కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పుతున్నామని వాటి ద్వారా ఎక్కడ ఎలా మాట్లాడాలో వారికి అవగాహన కల్పించారు. మరియు వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు . ఈ కమ్యూనిటీ ఎంగేజిమెంట్ కార్యక్రమాల ద్వారా పంచాయతి రాజ్ విభాగంతో కలిసి అన్ని డిపార్ట్మెంట్స్ సహకారంతో కరీంనగర్ జిల్లా లోని గ్రామాలను క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా మార్చడమే ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం అని జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, ఎం ఎల్ హెచ్ పి , మోహన్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్, దేవేందర్ రెడ్డి, టిబి సూపర్ వైజర్, సధానందం, హెల్త్ సూపర్ వైజర్ మరియు టిబి అలెర్ట్ ఇండియా సిబ్బంది తిరుపతి, గీతాంజలి, పాల్గొన్నారు..

# 80 వేల చేరువలో బంగారం ధరలు

ముంబై: బంగారం ధరలు ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉంటాయి. ధరల్లో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటాయి. నిత్యం బంగారం, వెండి ధరల్లో మార్పులు వినియోగదారులకు షాక్ ఇస్తున్నాయి. గత కొద్ది రోజులుగా బంగారం ధరలు పెరుగుతూనే పోతున్నాయి. మొన్నటి వరకూ తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు మూడు రోజుల నుంచి పెరుగుతూ పోతుండటంతో ధరలు అందనంత పైకి ఎగబాకాయి. బంగారం తిరిగి పది గ్రాములు ఎనభై వేలకు చేరువలో ఉండగా, కిలో వెండి ధర లక్ష రూపాయలు దాటేసింది. దీంతో బంగారం, వెండి వస్తువులను కొనుగోలు చేయడంపై వినియోగదారులు ఒకింత డైలమాలో పడినట్లే కనిపిస్తుంది. కొనుగోళ్లు గతం కంటే మందగించాయి. నిజంగా ఈ సీజన్ లో కొనుగోళ్లు విపరీతంగా జరగాల్సి ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. అయితే తాము ఆశించిన రీతిలో అమ్మకాలు జరగడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం, వెండి వస్తువులను కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. మదుపరులు కూడా ఇతర మార్గాలలో పెట్టుబడి పెట్టేందుకు ఎక్కువగా ఇష్టపడుతుండటంతో బంగారాన్ని కొనుగోలు చేసే వారు తక్కువయ్యారని వ్యాపారులు చెబు?తన్నారు. అయితే రానున్న కాలంలో బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశముందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత కొంత ధరలు తగ్గినా తిరిగి ధరలు పెరగడం కొంత ఆందోళన కలిగిస్తుంది.అదే బాటలో వెండి ధరలు ధరలు తగ్గినప్పుడే... బంగారం ధరలు తగ్గినప్పుడే కొనుగోలు చేయాలని చూసేవారు ఎక్కువ మంది ఉన్నారు. తక్కువ నగదుతో ఎక్కువ మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడానికే వినియోగదారులు ఇష్టపడతారు. అందుకే ధరలు పెరిగినప్పుడు సహజంగా కొనుగోళ్లు తగ్గుతాయి. ఈరోజు దేశంలో బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. వెండి ధరల్లో కూడా స్వల్పంగానే పెరుగుదల కనిపించింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో నేడు బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 71,160 రూపాయలుగా నమోదయింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 77,630 రూపాయలుగా కొనసాగుతుంది. కిలో వెండి ధర 100,900 రూపాయలకు చేరుకుంది. ఉదయం ఆరు గంటల వరకే ఈ ధరలు నమోదయ్యాయి.మధ్యాహ్నానికి ధరలు పెరగొచ్చు. తగ్గొచ్చు. స్థిరంగా కొనసాగవచ్చని వ్యాపారులు చెబుతున్నారు.

# ఉద్యోగాలన్నీ బ్యాక్లాగ్

## ఉద్యోగాలు బ్యాక్లాగ్ తో నిరాశతో అభ్యర్థులు. మరో నోటిఫికేషన్లో ఇచ్చే అవకాశం.

గోదావరిఖని : కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలన్నీ బ్యాక్లాగ్ వేసే ఆలోచనలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందని నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారు .గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు కు కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించింది. గురుకులం, గ్రూప్ 4, డీఎస్సీ , హాస్టల్ వెల్ఫేర్ ఫలితాలు ప్రకటించి, నోటిఫికేషన్ ప్రకారం ఇచ్చిన ఉద్యోగాలన్నీ భర్తీ చేయకుండా మిగిలిపోయిన ఉద్యోగాలు మొత్తం కాంగ్రెస్ గవర్నమెంట్ బ్యాక్ లాగ్ వేసే ఆలోచనలో ఉన్నట్లు నిరుద్యోగులు మేధావులు అనుకుంటున్నారు. తదుపరి మెరిట్ ఉన్న అభ్యర్థులను గవర్నమెంట్ ఎంపిక చేయకుండా మిగిలిన ఉద్యోగాలని బ్యాక్ లాక్ చేసే ఆలోచనలో ఉన్నట్లు నిరుద్యోగులు అనుకుంటున్నారు . ఇలా చేయడం వల్ల చాలామంది నిరుద్యోగులు నష్టపోతున్నారని, ఆర్థిక భారం, వయోభారం నిరుద్యోగులపై ఏర్పడుతుందని మేధావులు, అధికారులు అభిప్రాయ పడుతున్నారు. ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారం ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

**గవర్నమెంట్ వచ్చే నోటిఫికేషన్ లో ఇచ్చే ఆలోచన.**

కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాక్ లాక్ చేసిన పోస్టులన్నీ వచ్చే నోటిఫికేషన్ లో ఇచ్చే ఆలోచనలు ఉన్నట్లు నిరుద్యోగులు అనుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో నిరుద్యోగులకు ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తాను హామీ తోనే ఇలా మిగిలిన పోస్టులన్నీ బ్యాక్ లాక్ చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ఒక్క పోస్టు కూడా బ్యాక్లాగ్ చేయకుండా న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

**డోన్ మెరిట్ అవకాశం కల్పించాలి.**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారం ఉద్యోగాలు బ్యాక్లాగ్ చేయకుండా తదుపరి మెరిట్ ఉన్నవారికి ఉద్యోగ ఒక అవకాశాలు కల్పించడానికి డౌన్ మెరిట్ లేదా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను రిలిక్విష్మెంట్ తీసుకొని అవకాశం కల్పించాలని ఇలా చేయడం ద్వారా ఒక ఉద్యోగం కూడా మిగలకుండా అన్ని ఉద్యోగాలన్నీ భర్తీ అవుతాయని అభ్యర్థులు అంటున్నారు. ప్రభుత్వాన్ని, అధికారులను, మేధావులను, అభ్యర్థులు చేతులెత్తి వేడుకుంటున్నారు.

**కోర్టు మెట్లు ఎక్కిన గురుకుల అభ్యర్థులు.**

కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన ఉద్యోగాలు బ్యాక్లాగ్ చేయకుండా తదుపరి మెరిట్ ఉన్న అభ్యర్థులకు కల్పించాలని గురుకుల అభ్యర్థులు ఇప్పటికే కోట్లు మెట్లు ఎక్కి పోరాటాలు చేస్తున్నారు. ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో

అభ్యర్థులు నిరాశకు గురవుతున్నారు. గురుకుల అభ్యర్థులు తొమ్మిది నెలల నుండి సీఎంను రేవంత్ రెడ్డి ని కలిసిన కూడా విద్యార్థులకు స్పష్టమైన హామీ రాలేదు. గురుకుల అభ్యర్థులు కోర్టు తీర్పుతోనే న్యాయం జరుగుతుందని ఆశతో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన నోటిఫికేషన్లు ప్రకారం ఉద్యోగాలు బ్యాక్ లాక్ కాకుండా తదుపరి మెరిట్ ఉన్నవారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# ఆకాశమే హద్దుగా యువతకు అవకాశాలు

మంత్రి శ్రీధర్ బాబు

రఘువంశీ ఏరోస్పెస్ యూనిట్ తయారీ కేంద్రానికి శంకుస్థాపన

మహేశ్వరం నియోజకవర్గం మామిడిపల్లి హార్డ్ వేర్ పార్క్ లో వేలాదిమందికి ఉద్యోగాలు:

గత దశాబ్దన్నర కాలంలో ఏరోస్పెస్ లో అపారమైన అవకాశాలు వచ్చాయని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆకాశమే హద్దుగా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు డిఫెన్స్, వైమానిక రంగాల్లో ఎదిగేందుకు అవకాశం ఉందని మంత్రి శ్రీధర్ బాబు గారు అన్నారు. ఇవాళ మహేశ్వరం నియోజకవర్గం మామిడిపల్లి గ్రామంలోని హార్డ్ వేర్ పార్క్ లో రఘువంశీ ఏరోస్పెస్ తయారీ యూనిట్ కేంద్రానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు గారితో పాటు నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐఒఖీ మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలో హార్డ్ వేర్ పార్క్, ఫ్యాబ్ సిటీ, ఫోర్త్ సిటీ అనేక అంతర్జాతీయ కంపెనీలు ఉన్నాయని.. అందువల్ల స్థానిక యువతీయువకులకు బోలెడన్నీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు.కంపెలకు తగినట్లు స్కిల్స్ డెవలప్మెంట్ చేసుకోవాలని సూచించారు లక్ష్మారెడ్డి.

రఘువంశీ ఏరోస్పెస్ ను 20 ఏళ్ల క్రితం 10 మంది ఉద్యోగులతో తన తండ్రి ప్రారంభించారని.. నేడు 2000 మందికి ఉపాధి కల్పించే సంస్థగా ఎదగటం గర్వంగా ఉందని ఛైర్మన్ రఘువంశీ అన్నారు.

# పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి

యాదగిరి హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత ప్రమాద భీమా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,

సిద్దిపేట: సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న గత నాలుగు నెలల విధినిర్వహణలో గుండెనొప్పి రాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. యాదగిరి కుటుంబ సభ్యులకు పోలీసు డిపార్ట్మెంట్ భద్రత స్కీమ్ ద్వారా 8,00,000/- లక్షల రూపాయల చెక్కును కమిషనర్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి బాసటగా నిలుస్తుందన్నారు. పోలీసు కుటుంబ సభ్యులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవాలని సూచించారు. డిపార్ట్మెంట్ నుండి ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులను సక్రమంగా వినియోగించుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు.



ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, బి సూపరిండెంట్ అలీషా నిమ్మల, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె రవీందర్ రెడ్డి, యాదగిరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 2025 నుంచి 2027 వరకు ఐపీఎల్ తేదీలు వచ్చేశాయ్.. బీసీసీఐ అనూహ్య ప్రకటన

**- ఒకేసారి మూడు సీజన్ల తేదీలు ప్రకటించిన ఐపీఎల్ అధికారులు**

**- వచ్చే ఏడాది మార్చి 14 నుంచి మే 25 వరకు ఐపీఎల్ 2025 నిర్వహణ**

**- ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 15-మే 31 వరకు, ఐపీఎల్ 2027 ఎడిషన్ మార్చి 14 - మే 30 వరకు నిర్వహించనున్నట్టు ప్రకటన**




బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) అనూహ్యమైన ప్రకటన చేసింది. తదుపరి మూడు ఐపీఎల్ సీజన్ల తేదీలను శుక్రవారం ఉదయం ప్రకటించింది. తక్షణ ప్రాధాన్యత అయిన ఐపీఎల్ 2025 సీజన్ వచ్చే ఏడాది మార్చి 14 (శుక్రవారం) నుంచి మే 25 (ఆదివారం) వరకు జరగనుందని వెల్లడించింది. ఇక ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 15 నుంచి మే 31 వరకు, ఐపీఎల్ 2027 ఎడిషన్ మార్చి 14 నుంచి మే 30 వరకు జరగనుందని ప్రకటించింది. ఈ మేరకు ఐపీఎల్ ఫ్రాంచైజీలకు బీసీసీఐ అధికారిక సమాచారం అందించింది.

బీసీసీఐ, ఐపీఎల్ అధికారుల ప్రకటన క్రీడా వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సాధారణంగా ఐపీఎల్ తేదీల ప్రకటన విషయంలో చాలా జాప్యం జరుగుతుంటుంది. మునుపటి కొన్ని సీజన్లను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతోంది. చివరి నిమిషం వరకు వేచి చూసి ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఇప్పుడు ఏకంగా మూడు సంవత్సరాల తేదీలను ప్రకటించడం ఆశ్చర్యకరంగా మారింది. అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్స్ కారణంగా ఇబ్బందులు ఎదురవుతుండడాన్ని దృష్టిలో ఉంచుకొని బీసీసీఐ ఈసారి ఇంత ముందుగా ప్రకటించింది.

# పెర్త్ టెస్ట్: కేఎల్ రాహుల్ అవుట్‌పై వివాదం..

**- మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో వికెట్ల వెనక దొరికిపోయిన కేఎల్ రాహుల్**

**- నాటౌట్‌గా ప్రకటించిన ఆన్ ఫీల్డ్ అంపైర్**

**- రివ్యూ కోరిన ఆస్ట్రేలియా**




విజువల్స్ అస్పష్టంగా ఉన్నప్పటికీ రాహుల్‌ను ఔట్‌గా ప్రకటించిన థర్డ్ అంపైర్

అంపైర్ నిర్ణయంపై అసంతృప్తి ప్రకటిస్తూ మైదానం వీడిన రాహుల్

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో భారత ఆటగాడు కేఎల్ రాహుల్ అవుట్ వివాదాస్పదమైంది. మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో రాహుల్ వికెట్ల వెనక దొరికిపోయాడు. మంచి లెంగ్త్‌తో వచ్చిన బంతిని రాహుల్ డిఫెన్స్ ఆడే ప్రయత్నం చేశాడు. అది నేరుగా వెళ్లి కీపర్ అలెక్స్ కేరీ చేతిలో పడింది. అవుట్ కోసం బౌలర్ అప్పీల్ చేయగా, ఆన్ ఫీల్డ్ అంపైర్ రిచర్డ్ కెటెల్‌బరో దానిని నాటౌట్‌గా ప్రకటించాడు. దీంతో ఆసీస్ వెంటనే రివ్యూను ఎంచుకుంది.

రీప్లేలో స్పైక్ స్పష్టంగా కనిపించింది. బ్యాట్ ఎడ్జ్‌ను బంతి రాసుకుంటూ వెళ్లినట్టుగానూ ఉంది. విజువల్స్ అస్పష్టంగా ఉండడం, బంతి బ్యాట్‌ను తాకినప్పుడు శబ్దం వచ్చిందా? లేదంటే బ్యాట్ ప్యాడ్‌ను తాకినప్పుడు శబ్దం వచ్చిందా? అన్న విషయంలో స్పష్టత లేకుండా పోయింది. స్పష్టమైన ఫ్రంట్ ఆన్ యాంగిల్ లేకపోవడంతో నిర్ణయం తీసుకోవడం కష్టమైంది. ఈ సందిగ్ధత ఉన్నప్పటికీ ఆన్‌ఫీల్డ్ అంపైర్ నిర్ణయాన్ని రద్దు చేస్తూ థర్డ్ అంపైర్ రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్.. రాహుల్‌ను అవుట్‌గా ప్రకటించాడు.

ఈ నిర్ణయంపై రాహుల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. థర్డ్ అంపైర్ మరో యాంగిల్‌ను చెక్ చేయకపోవడంపై అసహనం ప్రదర్శించాడు. రీప్లేలో బంతి బ్యాట్‌ను తాకినట్టు కనిపించినా అందుకు సరైన ఆధారాలు లేవు. అయినప్పటికీ తనను థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించడాన్ని నమ్మలేకపోయిన రాహుల్ నిరాశగా తల ఊపుతూ మైదానాన్ని వీడాడు.

# 73 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన టీమిండియా

**భారత్ లైనప్ ను కూల్చిన స్టార్క్, హేజిల్ వుడ్, మిచెల్ మార్ష్**

**5 పరుగులకే ఔట్ అయిన కోహ్లీ**

**ప్రస్తుత స్కోరు 45 ఓవర్లలో 121 పరుగులు**




పెర్త్ లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ తడబడుతోంది. కంగారూల బౌలింగ్ ను ఎదుర్కోవడంలో భారత్ బ్యాట్స్ మెన్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

73 పరుగులకే 6 వికెట్లను కోల్పోయిన దశలో రిషభ్ పంత్, తెలుగు తేజం నితీశ్ రెడ్డి ఇన్నింగ్స్ ను నిర్మించే బాధ్యతను భుజాలపై వేసుకున్నారు. మిచెల్ స్టార్క్, హేజిల్ వుడ్, మిచెల్ మార్ష్ లు భారత్ లైనప్ ను కుప్పకూల్చారు. వీరి బౌలింగ్ ధాటికి జైశ్వాల్ (0), కేఎల్ రాహుల్ (26), దేవదత్ (0), కోహ్లీ (5), జురేల్ (11), వాషింగ్టన్ సుందర్ (4) తక్కువ పరుగులకే పెవిలియన్ చేరారు.

రిషభ్ పంత్ 37 పరుగులతో, నితీశ్ రెడ్డి 27 పరుగులతో క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం భారత్ స్కోరు 45 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 121 పరుగులు.

# ముగిసిన టీఓఏ ఎన్నికలు

**- న్యాయస్థానం ఆదేశంతో ఫలితాలు వాయిదా**

హైదరాబాద్: తెలంగాణ ఒలింపిక్ సంఘం (టీఓఏ) ఎన్నికలు గురువారం ఎల్బీ స్టేడియంలోని ఎల్. వెంకట్రామిరెడ్డి ఒలింపిక్ భవన్‌లో ప్రశాంతంగా ముగిశాయి. 65 మంది ఓటర్లలో 59 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి మినహా మిగతా పదవులు ఏకగ్రీవం అయ్యాయి. ఏపీ జితేందర్ రెడ్డి, వి. చాముండేశ్వరనాథ్‌లు ప్రెసిడెంట్ పదవి కోసం పోటీపడగా.. మల్లారెడ్డి, బాబురావులు ప్రధాన కార్యదర్శి రేసులో నిలిచారు. కోశాధికారి పదవికి సతీశ్ గౌడ్, ప్రదీప్ కుమార్‌లు పోటీపడ్డారు. ఉపాధ్యక్షులుగా వేణుగోపాల్ చారి, సంజీవ్ రెడ్డి, అమిత్ సంఘీ, అప్పారావు.. సంయుక్త కార్యదర్శులుగా జనార్ధన్ రెడ్డి, విజరు కుమార్, మహ్మద్ ఖాజా ఖాన్, ఉమేశ్‌లు ఏకగ్రీవం అయ్యారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు రాష్ట్ర క్రీడా సంఘాల నుంచి పది మంది, జిల్లా ఒలింపిక్ సంఘాల నుంచి ఐదుగురు సైతం ఏకగ్రీవం అయ్యారు. గురువారం ఒలింపిక్ భవన్‌లో జరిగిన వార్షిక సర్వ సభ్య సమావేశంలో టీఓఏలో మూడు కీలక పదవులకు ఎన్నికలు నిర్వహించగా.. సిటీ సివిల్ కోర్టు ఆదేశాలతో ఎన్నికల ఫలితాలను వెల్లడించలేదు. బాక్సింగ్ సంఘం పిటిషనుపై మధ్యంతర ఆదేశాలు జారీ చేసిన సిటీ సివిల్ కోర్టు అదనపు ప్రధాన జడ్జి ఎన్నికల ఫలితాలను వెల్లడించకూడదని, హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న ఒరిజనల్ పిటిషనులో తీర్పునకు ఎన్నికల ఫలితాలు లోబడి ఉండాలని ఆదేశించారు. టీఏఓ రిటర్నింగ్ అధికారి హైకోర్టు మాజీ న్యాయమూర్తి సి. ప్రవీణ్ కుమార్ ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఫలితాలను వాయిదా వేశారు. న్యాయస్థానం తదుపరి ఆదేశాలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి ఉండనుంది.

# కంగారూ సవాల్

**- సొంతగడ్డపై జోరుమీదున్న కమిన్స్‌సేన**

**- ఆసీస్‌లో హ్యాట్రిక్ విజయంపై భారత్ గురి**

**- నేటి నుంచి ఆసీస్‌తో భారత్ తొలి టెస్టు**

**- ఉదయం 7.50 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..**




హైదరాబాద్: రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో లేడు. యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ గాయం బారిన పడ్డాడు. టాప్ ఆర్డర్ బ్యాటింగ్ లైనప్‌పై అనిశ్చితి. పెర్త్ టెస్టు ముంగిట టీమ్ ఇండియా పరిస్థితి ఇది. మరోవైపు కెప్టెన్ పాట్ కమిన్స్ సహచర భీకర పేసర్లతో కలిసి సీమ్‌కు పదును పెడుతున్నాడు. స్మిత్, లబుషేన్, ట్రావిశ్ హెడ్‌లు ప్రతీకార విజయం కోసం ఎదురుచూస్తున్నారు. స్వదేశంలో కివీస్ చేతిలో వైట్‌వాష్ ఓటమితో భారత్ కాస్త తగ్గగా.. ఆసీస్ స్వదేశంలో సూపర్ స్పీడ్‌తో కనిపిస్తోంది. ప్రపంచ టెస్టు క్రికెట్‌లో అతిపెద్ద సమరమైన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నేటి నుంచి ఆరంభం కానుంది. పెర్త్‌లోని ది ఆప్టస్ స్టేడియం భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టు వేదిక కానుంది. భారత కాలమానం ప్రకారం నేడు ఉదయం 7.50 గంటల నుంచి పెర్త్ పోరు షురూ కానుంది.

కుర్రాళ్లపైనే భారం!

తొలి టెస్టులో టీమ్ ఇండియా కొత్త ఆటగాళ్లపై ఆధారపడనుంది. తుది జట్టులో ఏకంగా నలుగురు కొత్త ముఖాలు కనిపించే అవకాశం ఉంది. దేవదత్ పడిక్కల్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, ఆకాశ్ దీప్‌లు ఆడనున్నారు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ లేకపోవటం భారత్‌కు ప్రతికూలంగా మారింది. ఫామ్‌లో లేని కెఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్ టాప్ ఆర్డర్‌లో ఆడనున్నారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఫామ్‌లో లేడు. కానీ బలమైన ప్రత్యర్థిపై మెరుపు ఇన్నింగ్స్‌లో ఆడటంలో కోహ్లి దిట్ట. ఆసీస్‌పై కోహ్లికి తిరుగులేని రికార్డులు ఉన్నాయి. రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. ఈ ముగ్గురు బ్యాటర్లకు విరాట్ కోహ్లి జతకలిస్తే భారత్‌కు తిరుగుండదు. కానీ పెర్త్‌లో పచ్చిక పిచ్‌పై పదునైన ఆసీస్ పేస్ దాడిని ఏ మేరకు ఎదుర్కొంటారనే ప్రశ్న ఎక్కువగా ఉంది. పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ, హర్షిత్ రాణాలలో ఇద్దరు బుమ్రాకు జత కలువనున్నారు. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి పేస్ ఆల్‌రౌండర్‌గా ఆడనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్‌గా రవిచంద్రన్ అశ్విన్ తుది జట్టులో నిలువనున్నాడు.

ఆత్మవిశ్వాసంతో ఆసీస్

సొంతగడ్డపై చివరి రెండు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలను ఆస్ట్రేలియా కోల్పోయింది. గత పర్యటనలో టీమ్ ఇండియా ప్రథమ ప్రాధాన్య ఆటగాళ్ల సేవలు కోల్పోయినా.. చిరస్మరణీయ సిరీస్ విజయం అందుకుంది. ఈ పర్యటనలోనూ భారత్ ప్రథమ ప్రాధాన్య ఆటగాళ్ల సేవలను తొలి టెస్టుకు కోల్పోయింది. మరి కొత్త ఆటగాళ్లు పెర్త్ నుంచి అద్భుతం మొదలెడతారా? అనేది చూడాలి. ఆస్ట్రేలియా మాత్రం ఈసారి కచ్చితంగా సిరీస్ కొట్టాలనే పట్టుదలతో కనిపిస్తోంది. యువ ఓపెనర్ మెక్‌స్వీనీపై కంగారూ కెప్టెన్ నమ్మకంగా ఉన్నాడు. ట్రావిశ్ హెడ్ టీ20 తరహాలో సన్నద్ధం అయ్యాడు. మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ ఐదు రోజుల ఆటలో ఎప్పుడూ ప్రమాదకర బ్యాటర్లే. బౌలింగ్ విభాగంలో పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, జోశ్ హేజిల్‌వుడ్‌లు భారత బ్యాటర్లకు సవాల్ విసరనున్నారు. స్పిన్నర్ నాథన్ లయాన్‌ను మనోళ్లు ఎలా ఎదుర్కొంటారో చూడాలి. మిచెల్ మార్ష్, అలెక్స్ కేరీలు ఈసారి ఆసీస్‌కు ఎక్స్ ఫ్యాక్టర్‌గా నిలువనున్నారు.

ది ఆప్టస్ స్టేడియం సంప్రదాయ పేస్ పిచ్. బుధ, గురు వారాల్లో ఇక్కడ వర్షం కురిసింది. పిచ్ తయారీ ప్రక్రియకు వర్షం అంతరాయం కలిగించింది. వర్షం రాకతో ఆఖరు రెండు రోజుల్లో పిచ్‌పై పగుళ్లు తేలే అవకాశం లేకుండా పోయింది. పిచ్‌పై 8మిమీ మందంలో పచ్చిక ఉంచారు. పేసర్లకు మంచి బౌన్స్, పేస్ లభించనుంది. బ్యాట్‌కు, బంతికి సరసమైన పోటీ ఉండేలా పిచ్ తయారు చేసేందుకు క్యూరేటర్ ఐజాక్ మెక్‌డొనాల్డ్ ప్రయత్నం చేశారు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఎక్కువగా ఉంది. టెస్టు మ్యాచ్ సమయంలో ఎటువంటి వర్షం సూచనలు లేవు.

# టాప్‌లేపిన టైటాన్స్

**- 31-29తో బెంగాల్ వారియర్స్‌పై గెలుపు**

**- ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11**



న్యూఢిల్లీ: ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో తెలుగు టైటాన్స్ టాప్ లేపింది. సీజన్లో ఎనిమిదో విజయం సాధించిన తెలుగు టైటాన్స్ పీకెఎల్ 11 పాయింట్ల పట్టికలో అగ్రస్థానం దక్కించుకుంది. రెయిడర్ విజరు మాలిక్ (14 పాయింట్లు) సూపర్ టెన్ షోతో చెలరేగగా గురువారం గ్రేటర్ నోయిడా ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్‌పై తెలుగు టైటాన్స్ 31-19తో మెరుపు విజయం సాధించింది. బెంగాల్ వారియర్స్ తరఫున ప్రణరు రానె (9), విశ్వాస్ (4), హేమ్‌రాజ్ (4) మెరిసినా ఫలితం దక్కలేదు. ప్రథమార్థంలో తెలుగు టైటాన్స్ 19-9తో భారీ ఆధిక్యంలో నిలువగా.. బెంగాల్ వారియర్స్ ద్వితీయార్థంలో పుంజుకుంది. ఆఖరు 20 నిమిషాల ఆటలో 20 పాయింట్లు సాధించి ఓటమి అంతరాన్ని కుదించింది. సీజన్లో ఆడిన 12 మ్యాచుల్లో తెలుగు టైటాన్స్‌కు ఇది ఎనిమిదో విజయం కాగా.. బెంగాల్ వారియర్స్‌కు 11 మ్యాచుల్లో ఆరో పరాజయం.

# 24న ఆసీస్‌కు రోహిత్



రెండో టెస్టులో ఆడనున్న హిట్‌మ్యాన్


ముంబయి: భారత కెప్టెన్, ఓపెనర్ రోహిత్ శర్మ ఈ నెల 24న ఆస్ట్రేలియాకు వెళ్లనున్నారు. పితృత్వ సెలవులో ఉన్న రోహిత్ శర్మ తొలి టెస్టుకు అందుబాటులో లేడు. ఆస్ట్రేలియాతో రెండో టెస్టు ఆడిలైడ్‌లో డిసెంబర్ 6 నుంచి ఆరంభం కానుంది. అంతకుముందు, టీమ్ ఇండియా కాన్‌బెర్రాలో రెండు రోజుల డే నైట్ పింక్ బాల్ వార్మప్ మ్యాచ్ ఆడనుంది. ఈ వార్మప్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ మ్యాచ్ ప్రాక్టీస్ చేయనున్నాడు. ముంబయి నుంచి నేరుగా పెర్త్ చేరుకోనున్న రోహిత్ శర్మ.. ది ఆప్టస్ స్టేడియంలో టీమ్ ఇండియాతో చేరనున్నాడు. రోహిత్ శర్మ స్థానంలో జస్‌ప్రీత్ బుమ్రా ఆసీస్‌తో తొలి టెస్టులో భారత్‌కు కెప్టెన్సీ వహిస్తున్నాడు.

# ఇండియా ఆలౌట్... బుమ్రా దెబ్బకు విలవిల్లాడుతున్న ఆస్ట్రేలియా

**150 పరుగులకు ఇండియా ఆలౌట్**

**41 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచిన నితీశ్ రెడ్డి**

**31 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా**




పెర్త్ లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ లో టీమిండియా తొలి ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా కేవలం 150 పరుగులకే ఆలౌట్ అయింది. నితీశ్ రెడ్డి (41), రిషభ్ పంత్ (37), కేఎల్ రాహుల్ (26) మినహా మరెవరూ రాణించలేదు. 49.4 ఓవర్లకు ఇండియా ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా బౌలర్లలో హేజిల్ వుడ్ 4 వికెట్లు తీయగా.. స్టార్క్, మిచెల్ మార్ష్, కమిన్స్ తలో 2 వికెట్లు తీశారు.

అనంతరం తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ ను ప్రారంభించిన ఆస్ట్రేలియా కూడా తడబడుతోంది. 31 పరుగులకే ఆసీస్ 4 వికెట్లను కోల్పోయింది. ఉస్మాన్ ఖవాజా (8), మెక్ స్వీనీ (10), స్మిత్ (0) పెవిలియన్ చేరారు. వీరు ముగ్గురినీ బుమ్రా ఔట్ చేశాడు. 11 పరుగులు చేసిన ట్రావిస్ హెడ్ ను కొత్త బౌలర్ హర్షిత్ రాణా పెవిలియన్ చేర్చాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా స్కోరు 12 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 33 పరుగులు. లబుషేన్ (1 బ్యాటింగ్), మిచెల్ మార్ష్ (1 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**